epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

S TV SAMAYAM

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 29 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 5 నవంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

# మైనార్టీలకు దక్కిన రాజకీయ ద్రోహం?

## బలిపశువుగా అజారుద్దీన్!



- నామమాత్రపు శాఖల కేటాయింపు
- రాజకీయ పావుగా వాడుకునేందుకు కుట్ర
- సమాన ప్రాతినిధ్యం స్ఫూర్తికి విరుద్ధం
- నిరాశలో ముస్లిం సమాజం

**సమయం ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్ :** తెలంగాణ మంత్రివర్గంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మాజీ క్రికెట్ కెప్టెన్, ప్రముఖ ముస్లిం నాయకుడు మహ్మద్ అజారుద్దీన్‌కు శాఖల కేటాయింపులో జరిగిన జాప్యం, చివరకు దక్కిన నామమాత్రపు స్థానం రాష్ట్రంలోని మైనారిటీ వర్గానికి జరిగిన రాజకీయ ద్రోహంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి పదవి, అత్యంత కీలకమైన హోం మంత్రిత్వ శాఖను ఆశించిన ఒక ప్రపంచ, జాతీయ స్థాయి నాయకుడికి కేవలం మైనారిటీ సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ వంటి శాఖలను కేటాయించడం, ముస్లింల యొక్క రాజకీయ ఆకాంక్షలను తక్కువ అంచనా వేయడమే. మొత్తం ఎపిసోడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ హైకమాండ్ మధ్య జరిగిన అంతర్గత అధికార పోరాటంలో అజారుద్దీన్‌ను ఒక రాజకీయ పావుగా వాడుకోవడానికి జరిగిన కుట్రగా స్పష్టమవుతోంది.

మిగతా 5 లో



## 11లోగా కేసీఆర్, హరీష్ రావును

# అరెస్ట్ చేయాలి

### బీఆర్ఎస్-బీజేపీది 'ఫెవికాల్' బంధం కాదని నిరూపించాలి

- చెల్లిని గెంటేసిన దుర్మార్గుడు కేటీఆర్
- జూబ్లీహిల్స్‌లో 30 వేల మెజార్టీతో నవీన్ గెలుపు ఖాయం
- రహమత్‌నగర్ రోడ్‌షో సీఎం



**హైదరాబాద్, నవంబర్4:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహమత్‌నగర్ డివిజన్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు కేవలం సెంటిమెంట్ పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్-బీజేపీలది 'ఫెవికాల్' బంధం అని నిరూపించడానికి,

మిగతా 2 లో


# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

- సంస్కరణలపై అధ్యయానికి కమిటీ ఏర్పాటు
- కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంకు చోటు

**హైదరాబాద్, నవంబర్ 4:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంలో మార్పులకు ప్రభుత్వం సంకల్పించింది. అవతకవకలతో పాటు, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది.

మిగతా 2 లో





## అజారుద్దీన్‌కు మైనార్టీ శాఖ

- పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ కూడా..
- మంత్రి అడ్లూరి నుంచి శాఖ కేటాయింపు

.. వివరాలు 2లో

## చిన్నారిపై డ్యాన్స్ మాస్టార్ అసభ్య ప్రవర్తన

పోలీసులకు ఫిర్యాదుతో పోక్సో చట్టం కింద కేసు




.. వివరాలు 2లో

## ట్రంప్ సుంకాలపై న్యాయ విచారణ

సుప్రీంలో సవాల్ చేసిన వ్యాపారులు

నేడు విచారణ జరుగున్నట్లు వార్తలు

.. వివరాలు 4లో



03

### ఒక్క చాన్స్ ఇచ్చినందుకే

## రాష్ట్రం దివాళా

### కార్లు, బుల్డోజర్ మధ్యే జూబ్లీహిల్స్ యుద్ధం

కాంగ్రెస్ గెలిస్తే ఎవరికి రక్షణ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# ఏపీ, యూకే మధ్య వాణిజ్య సంబంధాలు

- లండన్ పర్యటనలో చంద్రబాబు
- భారత హైకమిషనర్‌తో భేటీ
- విద్యా, వాణిజ్య అంశాలపై చర్చ
- బ్రిటన్ పారిశ్రామిక వేత్తలను ఏపీ పంపాల్సిందిగా అభ్యర్థన



**న్యూఢిల్లీ:** చంద్రబాబు లండన్ పర్యటన పర్సనల్ టూర్ అని ప్రకటించినప్పటికీ ఏపీకి పెట్టుబడుల వేట అక్కడ కూడా కొనసాగిస్తున్నారు. లండన్లో అనేకమంది దిగ్గజాలతో భేటీ అవు తున్నారు. ఈ సమావేశం రెండు దేశాల మధ్య సంబం ధాలను మరింత బలపర చేందుకు ఉపకరిస్తుం దని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడుల అవకాశాలు, యుకెతో సహకారంపైనే ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు.

మిగతా 5 లో



# చేవెళ్ల ప్రమాదంపై సుమోటో కేసు

- పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా స్పందించిన మానవ హక్కుల కమిషన్
- డిసెంబర్15లోగా నివేదిక సమర్పించాలని ఆదేశం

02

చేవెళ్ల ఘోర బస్సు ప్రమా దంపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. ఈ ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకుని కేసు నమోదు చేసింది.



# మనజీవన విధానంలో వ్యవసాయం భాగం

- 54శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం
- దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది
- 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తొలిస్థానం
- అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కిషన్ రెడ్డి

03



# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రైలు ప్రమాదం

- ఎదురెదురుగా ఢీకొన్న రెండు రైళ్లు
- ఆరుగురు మృతి, 25మందికి పైగా గాయాలు

02



# అజారుద్దీన్‌కు మైనార్టీ శాఖ

**పబ్లిక్‌ఎంటర్‌ప్రైజెస్ కూడా.. మంత్రి అడ్లూరి నుంచి శాఖ కేటాయింపు**

**హైదరాబాద్, నవంబర్ 4:** రాష్ట్ర మంత్రి అజారుద్దీన్‌కు ప్రభుత్వం శాఖ కేటాయించింది. అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 31వ తేదీన అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణస్వీకారం చేసిన నాలుగు రోజులకు అజారుద్దీన్‌కు శాఖ కేటాయించారు. మొత్తంగా రాష్ట్ర కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. మరో రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మైనార్టీల ఓట్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చిన సంగతి తెలిసిందే. 'బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముస్లింకు హోంశాఖ ఇచ్చారు. ఇప్పుడు కూడా హోంశాఖను నాకు కేటాయించి ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యం కల్పించాలి' అని అజారుద్దీన్ సీఎం రేవంత్‌ను కోరినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. తనకు హోం శాఖ ఇస్తేనే ముస్లిం మైనార్టీలు ప్రభుత్వాన్ని నమ్ముతారని, జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అనవసర చర్చలకు తావులేకుండా శాఖల కేటాయింపు వీలైనంత త్వరగా ముగించాలని అజారుద్దీన్ కోరినట్టు తెలిసింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి తన వద్ద ఉన్న కీలక శాఖలు ఎవరికీ ఇచ్చేది లేదని, మైనార్టీ వెల్ఫేర్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని చెప్పినట్టు సమాచారం. జూబ్లీహిల్స్‌లో ఓడినా పోయేదేమీ లేదు.. హోంశాఖ మాత్రం ఇంకొకరికి ఇచ్చే ప్రసక్తి లేదని తెగేసి చెప్పినట్టు ప్రచార అవుతున్నది. ఆ మేరకే అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కట్టబెట్టినట్లు తెలుస్తోంది.

# ఓయూలో ఉద్రిక్తత

**కల్తీ ఆహారం పెడుతున్నారని నిరసన**

**గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థుల ఆందోళన**



**హైదరాబాద్, నవంబర్ 4:** ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కల్తీ ఆహారం పెడుతున్నారని ఓయూ విద్యార్థులు నిరసన చేపట్టారు. దీంతో ఓయూలో పోలీసులు భారీగా మోహరించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థులు నిరసన దిగారు. ఆహారం బాగాలేదని, నాణ్యత పెంచాలని కాంట్రాక్టర్‌కు విద్యార్థులు సూచించారు. కల్తీ ఆహారం తిని అనారోగ్యానికి గురవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌కు, ఓయూ అధికారులకు వ్యతిరేకంగా విద్యార్థులు ఓయూ ప్రధాన రహదారిపై భోజనంతో కూడి పాత్రలతో నిరసనకు దిగారు. ఆహారం బాగాలేదని చెప్తే.. ఏం చేసుకుంటారో చేసుకోండి అని కాంట్రాక్టర్ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని విద్యార్థులు పేర్కొన్నారు. నాణ్యత లేని కల్తీ ఆహారాన్ని పెడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# చిన్నారిపై డ్యాన్స్ మాస్టార్ అసభ్య ప్రవర్తన

**పోలీసులకు ఫిర్యాదుతో పోక్సో చట్టం కింద కేసు**

**హైదరాబాద్, నవంబర్ 4:** నగరంలోని బోయిన్‌పల్లి పీఎస్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ఓల్డ్ బోయిన్‌పల్లిలో సుబ్బు డాన్స్ స్టూడియో నిర్వాహకుడు జ్ఞానేశ్వర్ నాలుగేళ్ల చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించాడు. గత రెండు నెలలుగా తన వద్ద డ్యాన్స్ నేర్చుకునేందుకు వస్తున్న బాలిక పట్ల స్టూడియోలో ఎవరూ లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ నేపథ్యంలో కొన్నాళ్లుగా డ్యాన్స్ స్కూల్‌కు వెళ్లనని మారాం చేస్తుండటంతో.. చిన్నారిని తల్లిదండ్రులు ప్రశ్నించగా అసలు విషయం బయటకువచ్చింది. జ్ఞానేశ్వర్.. స్టూడియోలో చిన్నారిపై లైంగిక వేధింపులకు గురి చేయడంతో పాటు అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి.. నిందితుడిని అరెస్టు చేసినట్లు ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. జ్ఞానేశ్వర్‌ను రిమాండ్‌కు తరలించడంతోపాటు స్టూడియోను సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. పాఠశాలలోనే చిన్నారులకు మంచి, చెడు స్పర్శలపై అవగాహన కల్పించాలన్నారు. ఇలాంటి డ్యాన్స్ స్టూడియోలకు పంపే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.




# 11లోగా కేసీఆర్, హరీష్ రావును అరెస్ట్ చేయాలి

- బీఆర్ఎస్-బీజేపీది 'ఫెవికాల్' బంధం కాదని నిరూపించాలి
- చెల్లిని గెంటేసిన దుర్మార్గుడు కేటీఆర్
- జూబ్లీహిల్స్‌లో30 వేల మెజార్టీతో నవీన్ యాదవ్‌గెలుపు ఖాయం
- ఉప ఎన్నిక తర్వాత జూబ్లీహిల్స్‌లో పేదలకు 4 వేల ఇండ్లు
- బీఆర్ఎస్, బీజేపీపై తీవ్ర స్థాయిలో సీఎం ఫైర్
- రహమత్‌నగర్‌లో సీఎం రేవంత్‌రోడ్‌షో



**హైదరాబాద్, నవంబర్4:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహమత్‌నగర్ డివిజన్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు కేవలం సెంటిమెంట్ పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్-బీజేపీలది 'ఫెవికాల్' బంధం అని నిరూపించడానికి, నవంబర్ 11వ తేదీలోగా ఆ ప్రాజెక్టు అవినీతిపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసీఆర్, హరీశ్‌రావుపై చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి, కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. లేనిపక్షంలో ఆ రెండు పార్టీలు ఒక్కటేనని తేలిపోతుందని స్పష్టం చేశారు. ఉప ఎన్నికల తర్వాత జూబ్లీహిల్స్‌లో పేదలకు 4 వేల ఇళ్లు ఇప్పించే బాధ్యత తనదేనని సీఎం హామీ ఇచ్చారు.

### పీజేఆర్ కుటుంబంపై కేసీఆర్ దుర్మార్గం

పీజేఆర్ కుటుంబంపై కేసీఆర్ వ్యవహరించిన తీరును సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. ఆనాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఖైరతాబాద్‌లో భాగంగా ఉన్నప్పుడు, బస్తీ వాసుల తాగునీటి కష్టాలు తీర్చడానికి పీజేఆర్ ఖాళీ కుండలతో ధర్నా చేసి, నాటి సీఎం చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి కృష్ణా జలాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. లక్షలాది పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చిన పేదోళ్ల దేవుడు పీజేఆర్ అని కొనియాడారు. 2007లో పీజేఆర్ ఆకస్మికంగా మరణిస్తే, అభ్యర్థిని పెట్టకుండా టీడీపీ, బీజేపీలు ఆయన కుటుంబాన్ని ఏకగ్రీవంగా నిలబెట్టేందుకు అండగా నిలబడ్డాయని, కానీ కేసీఆర్ మాత్రం అభ్యర్థిని నిలబెట్టి ఆ మంచి సంప్రదాయాన్ని తుంగలో తొక్కాడని ఆక్షేపించారు. పీజేఆర్ సతీమణి కేసీఆర్‌ను కలిసేందుకు వెళితే మూడు గంటలు బయట నిలబెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని మండిపడ్డారు.

### సొంత చెల్లిని గెంటేసిన దుర్మార్గుడు కేటీఆర్

కేటీఆర్ మహిళా సెంటిమెంట్‌ను తెరపైకి తీసుకురావడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ఫైర్ అయ్యారు. "సొంత చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని ఇంటి నుంచి బయటకు పంపిన దుర్మార్గుడు కేటీఆర్," అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇలాంటి వాడు మాగంటి సునీతమ్మను ఆదుకుంటాడంటే ఎలా నమ్మాలని ప్రశ్నించారు. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు మంత్రి పదవి ఇవ్వని వాళ్లను చీపురు దెబ్బలు కొట్టాలని అన్నారు. మహిళలకు, మైనార్టీలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని స్పష్టం చేశారు. షేక్‌పేటలో చెత్త సమస్య ప్రస్తావిస్తూ, "గత 10 సంవత్సరాలు మంత్రిగా ఆ చెత్త నా కొడుకేగా కారణం. వాడిని చెట్టుకు కట్టేయండి," అంటూ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి

పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. "పదేళ్లుగా పాలించిన వాళ్లు పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. కానీ, మా ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 14,197 రేషన్ కార్డులు పేదోళ్లకు ఇచ్చింది," అని తెలిపారు. నియోజకవర్గంలో 25,925 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రతినెలా 23,311 క్వింటాళ్ల సన్నబియ్యం అందిస్తున్నామని వివరించారు. ఆర్టీసీలో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. పదేళ్లు బెంజ్ కారులో తిరిగిన వాళ్లు ఇప్పుడు ఆటోలో తిరుగుతూ నటిస్తున్నారని ఎద్దేవా చేశారు.



### బీజేపీ, బీఆర్ఎస్‌ల చీకటి ఒప్పందం

బీఆర్ఎస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందం ఉందని రేవంత్ రెడ్డి పదేపదే ఆరోపించారు. కాళేశ్వరం కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని బీజేపీ నేతలు పదేపదే చెప్పినా, కేసును సీబీఐకి అప్పగిస్తే మూడు నెలలైనా ఎఫ్ఐఆర్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్‌ను అరెస్ట్ చేయడానికి గవర్నర్ ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని నిలదీశారు. కారు ఢిల్లీకి చేరగానే కమలంగా మారుతోందని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీది ఫెవికాల్ బంధం కాకపోతే, నవంబర్ 11లోగా కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీష్, కేటీఆర్‌లను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుందని, అందుకే జూబ్లీహిల్స్‌లో బీజేపీ పరోక్షంగా బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి కోసం నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

**సంస్కరణలపై అధ్యయానికి కమిటీ ఏర్పాటు**

**కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంకు చోటు**

**హైదరాబాద్, నవంబర్ 4:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంలో మార్పులకు ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో చాలా అవతకవకలతో పాటు, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంటున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు ఆందోళనకు దిగాయి. కాలేజీల బంద్ కొనసాగి స్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు 15 మందితో ఈ కమిటీని నియమించింది. ఇక కాలేజీల నుంచి ఈ కమిటీలో ముగ్గురికి చోటు కల్పిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఈ కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు కల్పించినట్లు స్పష్టం చేసింది. ఈ కమిటీ.. పీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. అలాగే ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. మూడు నెలల్లో ఈ కమిటీ నివేదిక అందజేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టంగా సూచించింది. అలాగే విద్యా సంస్థలు స్పష్టం చేసిన సూచనలపై సైతం అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరుగుతోంది. సమయానికి ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో.. కాలేజీ యాజమాన్యం తమ కళాశాలల బంద్‌కు పిలుపునిస్తుంది. ఆ క్రమంలో కాలేజీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. దీంతో వాయిదాల రూపంలో నగదు చెల్లిస్తామంటూ కాలేజీల యాజమాన్యానికి ప్రభుత్వం తెలుపుతోంది. అందుకు ఆ కాలేజీల యాజమాన్యం సానుకూలంగా స్పందించకుండా ఆందోళనలకు దిగింది.



# చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన

**సుమోటోగా కేసు నమోదు చేసిన మానవహక్కుల సంఘం**

**హైదరాబాద్, నవంబర్ 4:** రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బస్సు ప్రమాద ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. తమ వారిని కోల్పోయి కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదించారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. మీడియా ఛానల్స్, పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ చర్యలు తీసుకుంది. ఈ సంఘటనపై డిసెంబర్ 15లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రోడ్లు రవాణా, భవనాల శాఖ, హోంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీలకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ కు కూడా నివేదిక సమర్పించాలని హెచ్ఆర్సీ ఆదేశించింది. మరోవైపు చేవెళ్ల బస్సు ప్రమాదంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ప్రమాదం జరిగిన స్థలాన్ని డీజీపీ శశిధర్ రెడ్డి, సీపీ అవినాష్ మహంతి, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. సోమవారం తెల్లవారుజామున తాండూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఆర్టీసీ బస్సు చేవెళ్ల మండలం మిర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. బస్సును కంకర లోడ్‌తో వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో లారీలో ఉన్న కంకర మొత్తం బస్సులో కుప్పగా పడిపోయింది. ఈ ప్రమాదంలో 19 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో 34 మంది గాయపడటంతో వారిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టిప్పర్ అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

# ఘోర రైలు ప్రమాదం

**ఎదురెదురుగా ఢీకొన్న రెండు రైళ్లు**

**ఆరుగురు మృతి, 25మందికి పైగా గాయాలు**



**రాయపూర్, నవంబర్ 4 :** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా రెండు రైళ్లు ఢీకొన్నాయి. మంగళవారం బిలాస్పూర్ లోని జైరామ్ నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. గూడ్స్ రైలును కోరా ప్యాసింజర్ ట్రైన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో 25 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో లాల్‌ఖదాన్ ప్రాంతంలో మెము ప్యాసింజర్-గూడ్స్ రైళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దాంతో పలు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంతో బిలాస్‌పుర్-హావ్‌డా లైన్ మార్గంలో రైళ్లరాకపోకలకు పూర్తి అంతరాయం ఏర్పడింది. దాంతో పలు సర్వీసులను రద్దు చేశారు. మరికొన్నింటిని దారిమళ్లించారు. ఈ ఘటన వల్ల ఆ మార్గంలో ఎలక్ట్రిక్ వైర్లు, సిగ్నల్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ప్రమాదంపై సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలికి చేరుకొని సహాయచర్యలు చేపట్టారు. వైద్య సిబ్బంది ప్రమాదస్థలికి చేరుకున్నారు. దెబ్బతిన్న కోచ్‌లను పట్టాల నుంచి తొలగిస్తున్నారు.

# మన జీవనవిధానంలో వ్యవసాయం భాగం

- 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం
- దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది
- 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం
- అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్, నవంబర్ 4:** దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమే ఓనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని 54 శాతం జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయరంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించుకోవడమేనని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63శాతం పెరిగిందని చెప్పు కొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపం ఓచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నా ఓమని తెలిపారు. వేరే దేశాలకు కూడా భారతదేశం నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయి యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి. 2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ది పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు. జీఎస్టీ 2.0 ద్వారా రైతులకు ఉపయోగపడేలా ట్రాక్టర్లు, మెషీన్లపై భారీగా జీఎస్టీ తగ్గించామని ప్రకటించారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. సాగు ఖర్చు కూడా భారీగా తగ్గి, రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్ వంటి అగ్రి టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరోమారు వర్షం

## అకాల వర్షంతో తడిసిపోయిన పత్తి, వరిధాన్యం

## హైదరాబాద్‌లో పలుచోట్ల కురిసిన వర్షం



**హైదరాబాద్/వరంగల్, నవంబర్ 4:** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో వర్షాలు దంచికొట్టాయి. మంగళవారం ఉదయం నుంచి కుండపోత వానలు కురిశాయి. వరంగల్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర రహదారులు చెరువులను తలపించాయి. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షానికి ఎనుమాముల మార్కెట్‌లో పత్తి, మొక్కజొన్న తడిసిపోయింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏర్పడ్డ 'మొంథా' తుపాను ముంపు నుంచి ఇంకా వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలు పూర్తిగా తేరుకోలేదు. మరోసారి వర్షాలు కురవడంతో లోతట్టుప్రాంత ప్రజల్లో ముంపు భయం నెలకొంది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల్, మేడ్చల్ – మల్కాజిగిరి, యాదాద్రి – భోంగీర్ వంటి పశ్చిమ, మధ్య, దక్షిణ తెలంగాణలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడుతాయని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్, సంబంధిత అధికారులతో కలిసి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 11వ డివిజన్ పోతన నగర్‌లో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. నాళాల భౌతిక స్థితి పరిశీలించి, వరద నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాల సూచించారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. పలుచోట్ల జల్లులు కురిసాయి. రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కుస్తాయనివాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లిడించింది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్, నల్లగొండతోపాటు పలు జిల్లాల్లో భారీ వాన కురుస్తున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉదయం భారీ వర్షం పడింది. సుమారు అరగంటపాటు ఈదురు గాలులతో కూడిన వాన కుండపోతగా కురిసింది. దీంతో రహదారులు జలమయమయ్యాయి. ఇక నల్లగొండ జిల్లాలో భారీ వర్షం కురుస్తున్నది. అరేబియా సముద్రం నుంచి తెలంగాణ వైపు తేమ గాలులు వీస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం నుంచి పొడి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

# జాబ్ క్యాలెండర్ హామీలతో మోసం

## ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు

## నిరుద్యోగులను నిండా ముంచారు

## జనంబాటలో జాగృతి అధ్యక్షురాలు కవిత



ఆదిలాబాద్,నవంబర్ 4: జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్,అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదనితెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదిలాబాద్‌లో మంగళవారం జరిగిన జనం బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సెంట్రల్ లైబ్రరీని సందర్శించి నిరుద్యోగులతో మాట్లాడిన ఆమె, ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారు. ఎన్నో వాగ్దానాలు చేసి ఒక్కటీ అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు, నియామకాలను మాత్రమే కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు. డీఎస్సీ, ఫార్మసీ, గ్రూప్స్ కోసం విద్యార్థులు కష్టపడుతున్నారు. కానీ ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియని అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొన్నటి గ్రూప్-1 పరీక్షల్లో అనేక తప్పులు జరిగాయని, తెలుగు, ఉర్దూ మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కవిత ఆరోపించారు. ఇలా కాకుండా క్వాలిటీ ఎగ్జామ్స్ నిర్వహించండి. ప్రతిపక్షాల సహకారం కూడా ఉంటుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. ఇక్కడ లైబ్రరీలో కనీస వసతులు లేవు. మండలాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరం. గతంలో నిజామాబాద్ లైబ్రరీలో జాగృతి తరఫున విద్యార్థులకు లంచ్ ఏర్పాటు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా లైబ్రరీల్లో మిడ్ డే మీల్స్ అమలు చేయాలని సూచించారు. లైబ్రరీలో కరెంట్ పోతే గంటల తరబడి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కనీసం జనరేటర్ ఏర్పాటుతో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

# డ్రగ్స్ పార్టీ భగ్నం

## గచ్చిబౌలి కో లివింగ్ హాస్టల్‌లో దాడి

## నైజీరియన్ల నుంచి తేజ కృష్ణ డ్రగ్స్ కొనుగోలు

## భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

**హైదరాబాద్,నవంబర్ 4:** నగరంలోని గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో ఎస్ఎం లగ్జరి గెస్ట్ రూమ్, కో లివింగ్ గెస్ట్ రూమ్‌లో జరుగుతున్న డ్రగ్స్ పార్టీని ఎస్‌వోటీ పోలీసులు భగ్నం చేశారు. భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై మాదాపూర్ అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..బెంగళూరులో ఉంటున్న ఇద్దరు నైజీరియన్ల నుంచి తేజ కృష్ణ డ్రగ్స్ కొనుగోలు చేశారని వెల్లడించారు. ప్రస్తుతం ఇద్దరు నైజీరియన్లు పరారీలో ఉన్నారని... వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకు వచ్చి తేజ లోకల్‌గా ఉన్న యువత, స్టూడెంట్‌లకు అమ్ముతారన్నారు. ఇప్పటివరకు అన్ని లావాదేవీలు కలెక్ట్ చేశామని.. నిందితులు రిమాండ్ చేసినట్లు చెప్పారు. పట్టుబడ్డ తేజ కృష్ణ ఆర్కిటెక్ట్ అని.. కడపకు చెందిన వ్యక్తిగా తెలిపారు. మొత్తం ఈ కేసులో 19 మంది ఉన్నారు..వారి 9 మంది ఫెడ్లర్లు ఉన్నారన్నారు. పరారీలో ఉన్నవారిలో నలుగురు ఫెడ్లర్లు ఉన్నారని చెప్పారు. తేజ కృష్ణపై గతంలో మూడు ఎన్డీపీఎస్ కేసులు ఉన్నాయని డీసీపీ ఉదయ్ రెడ్డి వెల్లడించారు. మాదాపూర్ ఎస్ఓటీ గచ్చిబౌలి పోలీసులు ఎస్ఎం కో లివింగ్ హాస్టల్లో రైడ్ నిర్వహించారని తెలిపారు. కో లివింగ్ హాస్టల్‌లో తేజ కృష్ణ, లోకేష్ రెడ్డి వద్ద డ్రగ్స్ లభించాయని చెప్పారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు మరో నలుగురు.. హోటల్ నైట్ ఐలో దొరికారన్నారు. వారిని అదుపులోకి తీసుకున్నామని.. వారి వద్ద కూడా డ్రగ్స్ లభించినట్లు తెలిపారు. మొత్తం ఈ కేసులో 13 మందిని అరెస్ట్ చేశామని.. మరో ఆరుగురు పరారీలో ఉన్నట్లు చెప్పారు. అరెస్ట్ అయిన వారిలో ఆరుగురు ఫెడ్లర్లు, ఐదు మంది కన్యూమర్లు ఉన్నారన్నారు.



# డ్రగ్స్ వాడకం.. వ్యాపారంలో డాక్టర్

## ముషీరాబాద్ డాక్టర్ నిర్వాకం

## దాడిచేసి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

**హైదరాబాద్, నవంబర్ 4:** ముషీరాబాద్‌లో ఓ వైద్యుడి ఇంట్లో డ్రగ్స్ పట్టుబడటం తీవ్ర కలకలం రేపుతోంది. దాదాపు మూడు లక్షల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ముగ్గురు యువకులతో కలిసి జాన్ పాల్ అనే డాక్టర్ ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి అమ్మకాలు సాగిస్తున్నారు. ముషీరాబాద్‌లో ఓ ఇంట్లో ఉంటూ డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నాడు. పక్కా సమాచారంతో డాక్టర్ ఇంట్లో సోదాలు జరిపిన ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ బృందానికి భారీగా డ్రగ్స్ లభించింది. వైద్యుడి ఇంట్లో డ్రగ్స్‌ను చూసి ఎక్సైజ్ పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముగ్గురు స్నేహితులు కలిసి డ్రగ్స్ దందా చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన ప్రమోద్, సందీప్, శరత్ అనే యువకులు.. బెంగుళూరు, ఢిల్లీ నుంచి డ్రగ్స్‌ను తీసుకొచ్చి.. డాక్టర్ జాన్‌పాల్ నివాసంలో పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇందుకు డాక్టర్ సహకరించాడు. డాక్టర్ స్వయంగా డ్రగ్స్ వాడటంతో పాటు వాటిని అమ్మకాలు జరుపుతున్నట్లు ఎస్టీఎఫ్ టీం గుర్తించింది. డ్రగ్స్ దందాపై సమాచారం అందిన వెంటనే ఎస్టీఎఫ్ బృందం డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో సోదాలు నిర్వహించారని.... ఈ సోదాల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడినట్లు ప్రదీప్ తెలిపారు. డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో ఓజి కుష్, ఎండిఎంఎ, ఎల్ఎస్‌డి బాస్ట్స్, కొకైన్, గుమ్మస్, హాసిస్ ఆయిల్‌ను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ డ్రగ్స్ విలువ రూ. మూడు లక్షలు ఉంటుందని తెలిపారు. అయితే డ్రగ్స్ తెప్పిస్తున్న ప్రమోద్, సందీప్, శరతులు ప్రస్తుతం పరారీలో ఉండగా.. వీరిపై కూడా కేసు నమోదు అయ్యింది.






# ఒక్క చాన్స్ ఇచ్చినందుకే రాష్ట్రం దివాళా తీసింది

## కార్లు, బుల్డోజర్ మధ్యే జూబ్లీహిల్స్ యుద్ధం

## కాంగ్రెస్ గెలిస్తే ఎవరికి రక్షణ

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 4:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే ఇళ్లు కూడా బుల్డోజర్‌కు గురవుతాయని, ప్రజలను ఎవరు రక్షించరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజీగూడలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన కాంగ్రెస్ సర్కారు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని క్షతపరుస్తూ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం రేవంత్ పూర్తిగా నిలబెట్టలేదని, విద్యార్థులకు హామీ ఇచ్చిన విద్యా భరోసా కార్డు కూడా అందించలేదని గుర్తుచేశారు. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణాల పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వనోడు అభివృద్ధి చేయగలడా అని ప్రశ్నించారు. ఉద్యోగుల విషయానికి వస్తే, కొత్త పీఆర్‌సీ, డీఏ హామీలు మాత్రమే ఇచ్చి అమెళ్లు పెట్టలేదని, రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ రెండేళ్లుగా అందించని పరిస్థితిని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు గురయ్యారని, విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, గిరీబోళ్ల ఇళ్లు కూల్చి ఎవరు నిలబడరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికను "కారు-బుల్డోజర్ మధ్య యుద్ధం" అని వివరిస్తూ, కాంగ్రెస్ గెలిస్తే ప్రతి ఇంటికీ నీటి బిల్లులు వస్తాయని, అందులో ప్రజల అభివృద్ధి నిలబడదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల అభివృద్ధి, కాంగ్రెస్ రెండేళ్ల అరాచకాన్ని గుర్తుచేసుకుని, ఓటర్లు సునీతా గోపినాథ్‌కి భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు.



సంపాదకీయం

# పాక్‌ను ఎగదోసే పనిలో ట్రంప్ !

ట్రంప్‌కు పిచ్చిపట్టిందని ఎవరైనా అనుకుంటే పొరపాటే.. ఎందుకంటే ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, ఆయన చర్యలు కేవలం భారత్‌ను టార్గెట్ చేస్తున్నవిగా గుర్తించాలి. భారత్ ఆర్థికంగా ఎదగడం ఒక ఎత్తయితే..సైనికపాటవంలో అమెరికాను ధిక్కరించే స్థాయికి చేరుకుంటుందన్న భయం కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆపరేసన్ సిందూర్‌లో భారత్ సైనిక పాటవం అజేయంగా నిలిచింది. పాక్‌కు అమెరికా ఇచ్చిన యుద్ధవిమానాలను కూడా తుత్తినియలు చేసింది. ఇదే ప్రధాన కారణంగా ట్రంప్‌ను నిద్రలేకుండా చేస్తోంది. అందుకే ఇటీవల ఆయన తీసుకున్న నిర్ణయాలన్నీ భారత్‌ను ఏకాకిని చేయాలన్న బలమైన సంకల్పంతో తీసుకున్నవేనని గుర్తించాలి. అన్నింటికి మించి పాక్‌ను బూచిగా చూపి బెదిరించాలన్న ధోరణి బాగా కనిపి స్తోంది. ఇందులో భారత్‌తో సమానంగా పాక్‌ను కూడ చేర్చి రెండు అణ్వాయుధ దేశాలు అంటూ పదేపదే వ్యాఖ్యానించారు. ఇప్పుడు పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందన్నారు. దంతా కూడా పాక్‌లో పాగావేసి, అక్కడి నుంచి అవసరమైతే భారత్, చైనాలపై దాడులకు దిగాలన్న కుయక్తులు పన్ను తున్నారు. అందుకే భారత్ వ్యతిరేక చర్యలకు ట్రంప్ స్పీడ్ పెంచారు. సుంకాలు కావచ్చు.. వీసాలు కావచ్చు, అక్కడ అనధికారికంగా ఉన్నవారిని వేధించి, వెక్కరించి తిప్పిపంపడం కావచ్చు..ఉద్యోగాల్లో భారీతయులను తొలగించాలన్న డిమాండ్ కావచ్చు..ఇవన్నీ కూడా ఆపరేషన్ సింధూర్ తరవాత తీసుకున్న గట్టి నిర్ణయాలుగా చూడాలి. తాజాగా అణ్వాయుధ పరీక్షలు చేస్తామని చెప్పడం ద్వారా పాక్ కూడా అ÷-వాయుధాలు పరీక్షిస్తోందని చెప్పడం కూడా కేవలం భారత్‌ను బెదిరించే చర్య తప్ప మరోటి కాదు. ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేసే అణ్వాయుధాలు అమెరికా వద్ద ఉన్నాయని స్వయంగా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఆదివారం నాడు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక నుండి అమెరికా అణ్వాయుధాలను పరీక్షిస్తుందని, చాలా దేశాలు అణు పరీక్షలు చేస్తున్నాయని అన్నారు. తమ వద్ద అత్యుత్తమమైన అణ్వాయుధాలున్నాయని, అయినా పెంచుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. అవి ఎలా పని చేస్తున్నాయో పరీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాల వద్ద కూడా అణ్వాయుధాలున్నాయని, కాని వారు బయటకు చెప్పరని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎటువంటి పరీక్షలు అమెరికా చేయలేదన్నారు. వారు అణు పరీక్షలు చేస్తునప్పుడు అమెరికా ఎందుకు చేయని దేశంగా ఉండాలని అన్నారు. ఆ దేశాలు రహస్యంగా భూగర్భంలో పరీక్షిస్తారు వాటి గురించి ప్రపంచానికి తెలియదని చెప్పుకొచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా, కేవలం పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందని చెప్పడంలో మతలబు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో పుతిన్, జిన్‌పింగ్ చాలా కఠినాత్ములు, బలమైన నాయకులు, తీవ్రంగా పరిగణించాల్సిన వ్యక్తులు అని వ్యాఖ్యానించారు. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరింది కదా అని ఇంటర్వ్యూ చేస్తున్న జర్నలిస్టు ప్రశ్నించగా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. 'మేము చైనాని ఓ కంట కనిపెడతాం. వారు అమెరికాను ఎల్లప్పుడూ కనిపెడ్తూ ఉంటారని అన్నారు. గత 8 నెలల కాలంలో 8 యుద్ధాలను ఆపానని, భారత్, పాక్‌ల మధ్య అణుయుద్ధాన్ని నివారించానని మరోసారి వ్యాఖ్యానించారు. ఇప్పటికే ట్రంప్ మీద స్వదేశంలో తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది. విదేశాల్లో కుట్రలు చేస్తున్నారని, భారత్ లాంటి మిత్రదేశాన్ని దూరం చేసుకుంటున్నారని మండిపడు తున్నారు. ఇవేవీ ఆయన పట్టించుకోవడం లేదు. అంతెందుకు న్యూయార్క్ మేయర్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ట్రంప్ డెమొక్రాట్స్ సోషలిస్టు అభ్యర్థి జోహ్రాన్ మమ్దానిపై విమర్శలు చేశారు. అతను సోషలిస్టు కాదు, కమ్యూనిస్టు అని అన్నారు. 'మమ్దాని గెలిస్తే అధ్యక్షుడిగా నేనే నిధులు కేటాయించను. ఎందుకంటే న్యూయర్క్‌ను నడిపించేది కమ్యూనిస్టు అయినప్పుడు పంపించడం వృథా' అని అక్కసు వెళ్లగక్కారు. డెమొక్రాట్స్‌లో చెడ్డవారు, కమ్యూనిస్టులు ఉంటే నేను చెడ్డవారి పక్కనే నిలబడతానని మరో మేయర్ అభ్యర్థి క్యూమోను ఉద్దేశించి ట్రంప్ పేర్కొన్నారు. ఇలా రాజకీయంగా కూడా ట్రంప్ అమెరికాలో విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ఇదే అవకాశంగా అణ్వాయు ధాలపై వ్యాఖ్యలు చేసింది. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణ్వాయు ధాలను పరీక్షిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ స్పందించింది. ఈ విషయంపై పాకిస్థాన్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి అంతర్జాతీయ మీడియాకు వివరణ ఇస్తూ.. తామెప్పుడు ఇతర దేశాల కంటే ముందుగా అణు పరీక్షలను పునరుద్ధరించబోమన్నారు. అణు పరీక్షలను నిర్వహించిన మొదటి దేశం పాక్ కాదని.. అదేవిధంగా అణు పరీక్షలను తిరిగి ప్రారంభించే మొదటి దేశంగానూ తాము ఉండబోమని స్పష్టం చేశారు. ఈ విషయంపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ సైతం స్పందించారు. బాధ్యతాయుతమైన అణ్వాయుధ దేశంగా చైనా ఎల్లప్పుడూ ఆత్మరక్షణ అణువ్యూహాన్ని సమర్థిస్తుందన్నారు. అణు పరీక్షలు నిలిపివేయాలనే విషయంలోనూ తాము అదే నిబద్ధతకు కట్టుబడి ఉంటామన్నారు. అమెరికా చేస్తున్న అణు పరీక్షలను సమర్థించుకున్న ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నా యన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. ఇప్పుడు పరిస్థితులు మారాయని ట్రంప్ అన్నారు. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణుసామర్థ్యాలను పెంచుకుంటున్న నేపథ్యంలో మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిందిగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొత్తంగా అమెరికా అణుపరీక్షల వ్యవహారం ఎలా ఉన్నా రష్యాచ,చైనాల సరసన పాక్‌ను కూడా చేర్చడం వెనక భారత్‌ను బెదిరించే ధోరణిని ట్రంప్ ప్రకటించారు. ఎందుకంటే పాక్‌ను బల్లెంగా ఎగదోసే పనిలో ట్రంప్ బిజీగా ఉన్నాడని గుర్తించాలి. అందువల్ల ట్రంప్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే.

# ట్రంప్ సుంకాలపై న్యాయవిచారణ

- సుప్రీంలో వ్యాపారుల సవాల్
- నేడు విచారణ జరుగున్నట్లు వార్తలు





**వాషింగ్టన్, నవంబర్ 4:** అమెరికా చరిత్రలోనే అత్యంత కీలకమైన న్యాయవిచారణకు అగ్రరాజ్య సుప్రీంకోర్టు సిద్ధమవుతోంది. టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలపై వాణిజ్య యుద్ధం సాగిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారాలను నిర్ణయించే అంశంపై న్యాయస్థానం అమెరికా కాలమానం ప్రకారం బుధవారం విచారణ జరపనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేసిన చిన్న వ్యాపారులు, డెమోక్రాట్ పాలిత రాష్ట్రాల కూటమి తరఫున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. రెండోసారి అధికారంలోకి రాగానే ట్రంప్ మిత్ర, శత్రు భేదం లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై సుంకాలతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికార చట్టాన్ని ఉపయోగించి ట్రంప్ ఈ సుంకాలు విధించారని అమెరికా సర్కారు తెలిపింది. అయితే, ఈ చట్టాన్ని వినియోగించే క్రమంలో అధ్యక్షుడు ఫెడరల్ చట్టాలను ఉల్లంఘించారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ట్రంప్ నిర్ణయాన్ని కొన్ని న్యాయస్థానాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలోనే అమెరికా ప్రభుత్వం సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. దీనిపై బుధవారం విచారణ జరగనుంది. ఈ కేసులో ట్రంప్‌నకు వ్యతిరేకంగా భారత సంతతి అటార్నీ నీల్ కత్యాల్ వాదనలు వినిపించనున్నారు. దీంతో ఆయన పేరు ప్రస్తుతం అంతర్జాతీయ మీడియాలో మార్మోగుతోంది. 54 ఏళ్ల నీల్ కత్యాల్ షికాగోలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు భారత్ నుంచి వచ్చిన వలసదారులు. యేల్ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నీల్.. మాజీ అధ్యక్షుడు ఒబామా హయాంలో యూఎస్ సొలిసిటర్ జనరల్‌గా వ్యవహరించారు. ఇప్పటివరకు అమెరికా సుప్రీంకోర్టులో 50కి పైగా కేసులను వాదించారు. గతంలో పలుమార్లు ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నీల్ న్యాయస్థానాల్లో వాదించిన సందర్భాలున్నాయి. 2017లో ట్రంప్ తొలిసారి అధికారంలో కొన్ని దేశాలపై విధించిన ప్రయాణ ఆంక్షలకు వ్యతిరేకంగా నమోదైన కేసులను నీల్ వాదించారు. 'ఇంపీచ్: ది కేస్ అగైనెస్ట్ డొనాల్డ్ ట్రంప్' అనే పుస్తకాన్ని కూడా రచించారు. ఈ కేసు విచారణకు ట్రంప్ ప్రత్యక్షంగా హాజరుకావాలని తొలుత భావించారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఆ ఆలోచనను విరమించుకున్నారు. ప్రభుత్వం తరఫున ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ హాజరుకానున్నారు. ఈ కేసు విచారణపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. ఇందులో మేం గెలిస్తే.. ప్రపంచంలోనే అత్యంత సంపన్న, సురక్షితమైన దేశంగా అమెరికా నిలుస్తుంది. ఒకవేళ ఓడిపోతే పేద దేశంగా మారుతుంది. అలా జరగొద్దని భగవంతున్ని కోరుకుంటున్నా అని రాసుకొచ్చారు.

# బెంగాల్లో సర్‌కు వ్యతిరేకంగా మమత గళం

## కోల్‌కతా వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహణ

## ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం



**కోల్‌కతా,నవంబర్ 4:** బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం విరుచుకుపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ బెంగాలీ మాట్లాడే పౌరులను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన 'నిశ్శబ్ద రిగ్గింగ్' అని ఆరోపించారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మంగళవారనాడు కోల్‌కతా వీధుల్లో భారీ ర్యాలీని మమత ముందుండి నడిపించారు. ఆమె మేనల్లుడు, టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు అభిషేక్ బెనర్జీ కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఎలక్షన్ కమిషన్ టైమ్‌లైన్ పెట్టుకుని మరీ ఇంత హడావిడిగా ఎస్ఐఆర్ నిర్వహించడాన్ని మమతా బెనర్జీ తప్పుపట్టారు. బెంగాల్‌లో 2022లో ఓటర్ రివిజన్ జరిగిందని, అందుకు రెండేళ్లు పట్టిందని అన్నారు. ఇప్పుడు ఎస్ఐఆర్ పక్రియ నెలరోజుల్లోనే పూర్తిచేయాలనుకుంటున్నారని అన్నారు. ఈసీ పారదర్శకత్వను ప్రశ్నిస్తూ... బిహార్ ఎస్ఐఆర్‌లో ఎంతమంది రోహింగ్యాలు, బంగ్లాదేశీయులను గుర్తించారో చెప్పాలన్నారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల జాబితా నుంచి అర్హులైన ఒక్క ఓటరును తొలగించినా బీజేపీ ప్రభుత్వ పతనాన్ని తమ పార్టీ చూస్తుందని మమత హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల కమిషన్‌తో కేంద్రం కుమ్మక్కై ఎస్ఐఆర్ పక్రియను ఒక ఉపకరణంగా వాడుకుంటోందని విమర్శించారు. హిందీ, పంజాబీ మాట్లాడే వాళ్లు ఎలా పాకిస్థానీయులు కాదో బంగ్లా మాట్లాడే వాళ్లు బంగ్లాదేశీయులు కాదని మమత అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్లను బీజేపీ భయపెట్టే ప్రయత్నం చేస్తోందని, ఈ భయాలతోనే ఇప్పటికే ఏడుగురు ప్రాణాలు తీసుకున్నారని టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ అన్నారు. లీగల్ ఓటర్లను ఎన్నికల జాబితా నుంచి తొలగిస్తే ఢిల్లీలో మెగా నిరసనకు మద్దతుదారులంతా సిద్ధంతా ఉండాలని కోరారు. కాగా, టీఎంసీ నిరసనలపై బీజేపీ మండిపడింది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీ ఇదని ఆక్షేపణ తెలిపింది. అక్రమ వలసదారులను తమ ఓటు బ్యాంకుగా చేసుకున్న మమతా బెనర్జీ ఇప్పుడు వారికి రక్షణ కల్పిస్తున్నారని బీజేపీ ప్రతినిధి అమిత్ మాలవీయ ఆరోపించారు.

# బీహార్ ఎన్నికల్లో వివాదాస్పద వ్యాఖ్యలు

## కేంద్రమంత్రి లలన్ సింగ్‌పై కేసు నమోదు



**పాట్నా,నవంబర్ 4:** బిహార్ ఎన్నికల ప్రచారంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి, జేడీయూ నేత లలన్ సింగ్ పై పాట్నా జిల్లా యంత్రాంగం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. వీడియో నిఘా టీమ్ నుంచి ఫుటేజ్‌ను సమీక్షించిన అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే కారణంగా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, ప్రజాప్రాతినిధ చట్టం కింద లలన్ సింగ్‌పై అధికారులు కేసు నమోదు చేశారు. మొకామా ప్రాంతంలో జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ తరఫున లలన్ సింగ్ ఇటీవల ప్రచారంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా పోలింగ్ రోజున విపక్ష నేతలను ఇళ్ల నుంచి బయటకు రానీయరాదని, ఇళ్లకు తాళాలు వేయాలని సూచించారు. నాయకులను ఓటు వేయకుండా అడ్డుకోవాలని, వాళ్లు ఒకవేళ రచ్చచేస్తే ఓటు వేయడానికి తీసుకు వెళ్లి తిరిగి ఇంటికే పరిమితం చేయాలని అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, కేంద్ర మంత్రి మాట్లాడిన వీడియోను ఆర్జేడీ ప్రతినిధి ప్రియాంక భారతి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఎన్నికల కమిషన్‌ను బలహీనపరిచేలా లలన్ సింగ్ చర్యలు ఉన్నాయని, బహిరంగంగా ఓటర్లను కేంద్ర మంత్రి బెదిరిస్తుంటే ఈసీ ఎందుకు మౌనంగా ఉందని ఆమె ప్రశ్నించారు. మొకామాలో ఇటీవల దులార్ చంద్ యాదవ్ అనే జన్‌సురాజ్ కార్యకర్త హత్యకు గురికావడంతో అనంత్ సింగ్‌ను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన బేవుర్ జైలులో ఉన్నారు.




# అమెరికా బాటలో కెనడా

## భారీగా విద్యార్థి వీసాలు తిరస్కరణ



**టోరంటో, నవంబర్ 4:** అమెరికా దారిలోనే కెనడా నిర్ణయాలు కూడా ఉంటున్నాయి. కెనడాలో భారతీయ విద్యార్థి వీసాలు భారీగా తిరస్కరణకు గురయ్యాయి. ఉన్నతవిద్య చదివేందుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి నలుగురిలో ముగ్గురు విద్యార్థి వీసాలను కెనడా అధికారులు తిరస్కరించారు. దీంతో భారతీయ విద్యార్థుల విషయంలో తీవ్రంగా వ్యవహరిస్తున్నట్లు అర్థం అవుతోంది. కెనడా ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ గణాంకాల ప్రకారం.. 2025 ఆగస్టులో భారతీయ విద్యార్థులు చేసుకున్న దరఖాస్తుల్లో 74 శాతం తిరస్కరణకు గురయ్యాయి. 2023లో ఆ మొత్తం 32 శాతంగా ఉంది. ఇదే సమయంలో చైనా విద్యార్థి వీసాల తిరస్కరణ రేటు 24 శాతంగా ఉండగా.. మిగతా దేశాల సగటు రేటు 40 శాతం మాత్రమే ఉండటం గమనార్హం. అంతర్జాతీయ విద్యార్థి వీసా కార్యక్రమాన్ని కఠినతరం చేసేందుకు కెనడా ప్రయత్నాలు కొనసాగిస్తోన్న తరుణంలో ఈ భారీ తిరస్కరణలు పెరిగాయి. మరోవైపు భారత్ నుంచి దరఖాస్తు చేసుకుంటున్న విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోతోంది. విదేశీ విద్యకు అమెరికా తర్వాతి స్థానంలో ఉన్న కెనడా.. గతేడాది దాదాపు 10లక్షల మంది విదేశీ విద్యార్థులకు అవకాశం కల్పించింది. వీరిలో 41శాతం భారత్ నుంచే ఉండగా.. ఆ తర్వాతి స్థానాల్లో చైనా, వియత్నాం దేశాలు ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇక భారీ స్థాయిలో విద్యార్థి వీసాల దరఖాస్తులను కెనడా తిరస్కరించడానికి అక్కడి స్థానిక పరిస్థితులే కారణమని ఇమిగ్రేషన్ నిపుణులు అంచనా వేస్తున్నారు. నివాస కొరత, మౌలిక సదుపాయాల కల్పన ఇబ్బందిగా మారడం, స్థానిక ఖర్చులు విద్యార్థులు భరించగలరా? అన్న విషయాలపై ఆందోళనల నేపథ్యంలోనే కెనడా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. మరోవైపు అమెరికా, కెనడాలకు ప్రత్యామ్నాయం చూస్తున్న భారతీయ విద్యార్థులు జర్మనీ వైపు మొగ్గు చూపుతున్నట్లు మరో నివేదిక వెల్లడించింది.

# మైనార్టీలకు దక్కిన రాజకీయ ద్రోహం?

## బలిపశువుగా అజారుద్దీన్!

**సమయం ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్ :** తెలంగాణ మంత్రి వర్గంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మాజీ క్రికెట్ కెప్టెన్, ప్రముఖ ముస్లిం నాయకుడు మహ్మద్ అజారుద్దీన్‌కు శాఖల కేటాయింపులో జరిగిన జాప్యం, చివరకు దక్కిన నామమాత్రపు స్థానం రాష్ట్రంలోని మైనారిటీ వర్గానికి జరిగిన రాజకీయ ద్రోహంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి పదవి, అత్యంత కీలకమైన హోం మంత్రిత్వ శాఖను ఆశించిన ఒక ప్రపంచ, జాతీయ స్థాయి నాయకుడికి కేవలం మైనారిటీ సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ వంటి శాఖలను కేటాయించడం, ముస్లింల యొక్క రాజకీయ ఆకాంక్షలను తక్కువ అంచనా వేయడమే. మొత్తం ఎపిసోడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ హైకమాండ్ మధ్య జరిగిన అంతర్గత అధికార పోరాటంలో అజారుద్దీన్‌ను ఒక రాజకీయ పావుగా వాడుకోవడానికి జరిగిన కుట్రగా స్పష్టమవుతోంది.



### రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం..

మైనారిటీ సమాజం ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్రంలో శాంతిభద్రతలు, పరిపాలనా విధుల్లో కీలకమైన పాత్ర పోషించే హోం మంత్రిత్వ శాఖను ఆయన డిమాండ్ చేశారు. విశ్లేషణాత్మక కోణం నుండి చూస్తే, భారతదేశ ప్రజాస్వామ్యంలో సమ్మిళిత పాలన అనేది రాజ్యాంగం యొక్క మూలస్తంభం. పెద్ద సంఖ్యలో ఉన్న మైనారిటీలకు కేవలం 'సంక్షేమం' అనే శాఖను మాత్రమే కేటాయించి, కీలకమైన ఆర్థిక, శాంతిభద్రతల వ్యవహారాల నుండి వారిని దూరంగా ఉంచడం 'సమాన ప్రాతినిధ్యం' అనే రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఇది మైనారిటీలను కేవలం లబ్ధిదారులుగా చూడటం తప్ప, పరిపాలనలో కీలక భాగస్వాములుగా గుర్తించకపోవడాన్ని సూచిస్తోంది.

### హైకమాండ్ స్కెచ్-ముఖ్యమంత్రి పావు..

అజారుద్దీన్ డిమాండ్ వెనుక ఉన్న నిజమైన కారణం, కాంగ్రెస్ అధిష్టానం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలువరించాలనే వ్యూహంగా విశ్లేషకులు చెబుతున్నారు. హైకమాండే అజారుద్దీన్ ద్వారా రేవంత్ రెడ్డి దగ్గర నుంచి హోం శాఖను తీయాలని ప్రయత్నించి ఉండవచ్చనే అనుమానం రేవంత్ రెడ్డి గ్రూప్‌లో బలంగా ఉంది. ఒక రాజకీయ నేతకు శాఖను కేటాయించడం కన్నా, ముఖ్యమంత్రి అధికారాన్ని ప్రశ్నించడంపైనే దృష్టి పెట్టారు. హోం శాఖ విషయంలో ముఖ్యమంత్రి గట్టిగా నిలబడటంతో, హైకమాండ్ తన పంతం నెగ్గించుకోలేక, చివరకు అజారుద్దీన్‌కు నామమాత్రపు శాఖలు ఇచ్చి సరిపెట్టింది. ఈ ప్రక్రియ మొత్తం, నాయకుడికి న్యాయం చేయడం కంటే, అంతర్గత అధికార పోరాటమే ప్రధానమైందని నిరూపిస్తుంది.

### నాయకుడి ప్రతిష్ఠ దిగజారుడు..

ఒక అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలున్న నాయకుడిని కేవలం మైనారిటీ వెల్ఫేర్ కే పరిమితం చేయడం అనేది ఆయన వ్యక్తిగత ప్రతిష్ఠను తగ్గించడమే కాకుండా, ముస్లిం సమాజానికి పంపిన సందేశం కూడా ప్రమాదకరం. రాజకీయ పరిభాషలో దీనిని 'టోకెనిజం' (నామమాత్రపు ప్రాతినిధ్యం) అంటారు. అంటే, కేవలం మైనారిటీలను సంతృప్తి పరచడానికి ఒక 'గుర్తు'గా ఒక శాఖను ఇవ్వడం తప్ప, వారికి నిజమైన అధికారాన్ని అప్పగించకపోవడం. ఈ చర్య అజారుద్దీన్‌కు జరిగిన అవమానం మాత్రమే కాదు, పాలనా వ్యవహారాల్లో మైనారిటీల భాగస్వామ్యం కేవలం సంక్షేమానికే పరిమితం కావాలనే కాంగ్రెస్ వైఖరికి ఇది అద్దం పడుతోంది.

### నిరాశలో ముస్లిం సమాజం..

ఈ నియామక ప్రక్రియ చట్టబద్ధంగా జరిగినప్పటికీ, 'లీగల్ హక్కుల స్ఫూర్తిని హైకమాండ్ ఉల్లంఘించింది. మైనారిటీల హక్కులు, అవకాశాలలో సమానత్వం కేవలం చట్టాల రూపంలో కాకుండా, రాజకీయ అధికారాన్ని పంచుకోవడంలో కూడా ప్రతిబింబించాలి. కీలక శాఖలను నిరాకరించడం ద్వారా, ముస్లింల ఆకాంక్షలు నెరవేరలేదనే లోతైన నిరాశ సమాజంలో నెలకొంది. ఎన్నికల సమయంలో మైనారిటీల నుంచి పూర్తి మద్దతు పొందిన కాంగ్రెస్ పార్టీ, అధికారం పంచుకునే విషయంలో వారిని దూరం పెట్టడం విశ్వాస ఘాతుకానికి దారితీస్తుంది.

### ఓటు బ్యాంకుకే ప్రాధాన్యత..

అజారుద్దీన్ శాఖల కేటాయింపు వ్యవహారం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత రాజకీయాలు, మైనారిటీల పట్ల వారి చిత్తశుద్ధిని తీవ్రంగా ప్రశ్నిస్తుంది. కీలక స్థానాలకు అర్హత ఉన్నప్పటికీ, వారిని తక్కువ ప్రాధాన్యత గల శాఖలకే పరిమితం చేయడం ద్వారా, కాంగ్రెస్ ముస్లింలను కేవలం సురక్షితమైన ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తుందనే విమర్శలకు బలం చేకూరుతుంది. అజారుద్దీన్ విషయంలో జరిగిన ఈ రాజకీయ ద్రోహం, భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాలపై, మైనారిటీల మద్దతుపై ప్రభావం చూపడం ఖాయం. కాంగ్రెస్ తన అంతర్గత కలహాలను పక్కన పెట్టి, సమాజంలో నెలకొన్న అన్యాయ భావనను తొలగించడానికి కృషి చేయాల్సి ఉంది.



# మొంథా తుఫాన్‌తో రైతులకు తీరని నష్టం

**సర్కార్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా ఉంది**

**"రైతులు తీవ్ర కష్టాల్లో ఉంటే లండన్ వెళతారు...**

**లోకేశ్ ఏమో ముంబైలో క్రికెట్ మ్యాచ్ చూస్తారు**

**కృష్ణా జిల్లాలో బాధిత రైతులను కలిసిన జగన్**

**రైతులను పూర్తిగా విస్మరించారని విమర్శ**

**విజయవాడ :** మొంథా తుఫాన్ ఏపీలో విధ్వంసమే సృష్టించింది.. కృష్ణా జిల్లాలో తుఫాన్ బాధిత రైతులను కలిసిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. పంట నష్టంపై ఆరా తీశారు.. ప్రభుత్వం నుంచి ఏ మేరకు సాయం అందిందని అడిగి తెలుసుకున్న ఆయన.. కూటమి సర్కార్‌పై ధ్వజమెత్తారు.. రాష్ట్రంలో రైతు పరిస్థితి తెలుసుకోవాలంటే గ్రౌండ్ లోకి తిరిగి చూస్తే అర్థం అవుతుంది.. ఈ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా, నిర్దయగా వ్యవహరిస్తుందని ఫైర్ అయ్యారు.. గోదావరి జిల్లాల నుంచి కర్నూల్ వరకు తుఫాను ఎఫెక్ట్ ఉంది.. రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. గతంలో ఎప్పుడూ ఊహించని విధంగా పంట పొలాలు మొత్తం నేట మునిగాయి.. తీవ్ర గాలులకు పంటలు దెబ్బతిన్నాయి.. రైతుల ఆరుగాలం కష్టం కోల్పోయారు.. పత్తి, మొక్కజొన్న, బత్తాయి పంటలు నాలుగు లక్షల ఎకరాల్లో మునిగాయి.. 18 నెలల చంద్రబాబు ప్రభుత్వంలో 16 సార్లు ప్రకృతి విపత్తులు సంభవించాయి.. 18 నెలలుగా ఒక్క రైతుకైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా..? ఇన్సూరెన్స్ డబ్బులు, పెట్టుబడి సాయం అందిందా..? అనినిలదీశారు వైఎస్ జగన్. పూర్తిగా ఈ ప్రభుత్వం రైతుల వెన్ను విరిచిందని విమర్శించారు జగన్.. చివరికి ఉచిత పంటల బీమా కూడా లేకుండా పోయింది.. ఒక్కొక్క రైతు వేల రూపాయల నుంచి లక్షల్లో నష్టపోయారు.. ఎరువులు కూడా బ్లాకులో కొనుక్కోవాల్సి వచ్చింది. ఇంత దారుణ పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవన్నారు.. ఇన్ని కష్టాలతో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు.. ప్రతీ అడుగులో కూడా రైతు నష్టపోతున్నారనన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలబడ్డాం.. ఒక్క రైతు కూడా భయపడలేదు.. అందరికీ భరోసా ఉంది.. అన్న ఉన్నాడన్న ధైర్యంతో ఉండేవారు.. డబ్బులు వస్తే తర్వాత సీజన్ పెట్టుబడి పెట్టడానికి డబ్బులు అందేవి.. ఏ రైతు కూడా ఈ ప్రభుత్వంలో సంతోషంగా లేరన్నారు.. ఆర్బీకేల పరిధిలో సచివాలయంతో అనుసంధానమై ఈ క్రాప్ బుకింగ్ నమోదయ్యేది.. రైతుకు ఎప్పుడు ఏ పంటకు ఇబ్బంది జరిగినా నష్టపరిహారం అందేది.. ప్రభుత్వం రైతులకోసం ఉంటుంది అనే భరోసా లభించేది.. ఎక్కడ పంట రేట్లు తగ్గినా ప్రభుత్వం స్పందించేది.. మార్క్ ఫెడ్ ద్వారా మార్కెట్‌లో కాంపిటీషన్ క్రియేట్ చేసి పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చే వాళ్లం.. సీఎం యాప్ సాయంతో గతంలో అన్నీ అందుబాటులో ఉండేవి.. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. "రైతులు తీవ్ర కష్టాల్లో ఉంటే, చంద్రబాబు ఏరియల్ సర్వే చేసి లండన్ వెళతారు... ఆయన కుమారుడు లోకేశ్ ఏమో ముంబైలో క్రికెట్ మ్యాచ్ చూస్తారు.... రైతులను గాలికి వదిలేశారు" అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రెండేళ్లుగా ఇస్తానన్న రూ.20,000 ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా కేవలం రూ.5,000 ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.

# రాజకీయ యాత్ర చేయడానకే జగన్ పరామర్శలు

**అమరావతి :** ముంథా తుపాన్ కారణంగా రాష్ట్రంలో పంట నష్టపోయిన రైతులను రైతు పరామర్శ యాత్ర పేరుతో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ రాజకీయం చేయడాన్ని మంత్రి నారా లోకేశ్ తప్పు పట్టారు. జగన్ పరామర్శ యాత్రపైమంత్రి నారా లోకేశ్ తన శైలిలో వ్యంగ్య బాణాలు సంధించారు. అప్పుడప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే జగన్ గారు.. ఎప్పుడూ జనం మధ్య ఉండే మా వైపు ఒక వేలెత్తి చూపిస్తున్నారన్నారు. అయితే మీ వైపు నాలుగు వేళ్లు చూపిస్తున్నాయనే విషయాన్ని మర్చిపోతున్నారంటూ చురకలంటించారు. తుపాన్ హెచ్చరిక వచ్చిన నాటి నుంచి సాధారణ పరిస్థితి నెలకొనే వరకు ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు.. అలాగే చీఫ్ సెక్రటరీ నుంచి విలేజ్ సెక్రటరీ వరకు అంతా ప్రజల చెంతే ఉన్నామని పేర్కొన్నారు. అలా ప్రజలను ఆదుకున్నామని తెలిపారు. ఇవన్నీ మీకు తెలియడానికి మీరు ఇక్కడ లేరంటూ నారా లోకేశ్ వ్యంగ్యంగా అన్నారు. మీది వేరే భ్రమాలోకం.. అందులో విహరిస్తుంటే.. ఇవన్నీ తెలియవని జగన్‌కు తెలిపారు. తనకు మహిళలంటే గౌరవమని.. అలాగే దేశమంటే భక్తి అని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అందుకే మహిళల వరల్డ్ కప్ ÷నైల్ మ్యాచ్ చూడటానికి ముంబై వెళ్లానన్నారు. కోట్లాది భారతీయులు తలెత్తుకునేలా మహిళామణులు వరల్డ్ కప్ గెలిస్తే.. తాను గెలిచినంతగా ఆనందించానని పేర్కొన్నారు. సొంత తల్లి, చెల్లిని తరిమేసిన మీకు దేశభక్తి, మహిళా శక్తి గురించి ఏం తెలుస్తుందిలే! అంటూ జగన్ వైఖరిని మంత్రి నారా లోకేశ్ ఎండగట్టారు. ఇకపోతే రైతు పరామర్శ పేరుతో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ రెడ్డి డీజేలు పెట్టి పార్టీ జెండాలతో ఊరేగటానికే వచ్చాడంటూ మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వర రావు మండిపడ్డారు. రైతు కష్టంలో ఉంటే.. నేషనల్ హైవేపై టెంట్లు వేసుకుని రెడ్ కార్పెట్ మీద ఫొటోషూట్లు చేశాడంటూ జగన్ వైఖరిపై నిప్పులు చెరిగారు. మంగళవారం విజయవాడలో దేవినేని ఉమా విలేకర్లతో మాట్లాడుతూ.. మొంథా తుఫాను సమయంలో రైతుల కష్ట సమయంలో వారికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తోపాటు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. వైఎస్ జగన్ మాత్రం ప్యాలెస్‌లో పడుకున్నాడంటూ విమర్శించారు. ప్రతిపక్షంలో చంద్రబాబు నేలపై కూర్చుని నీ మెడలు వంచి రైతుల కోసం రూ. 590 కోట్ల బీమా ప్రీమియం చెల్లించేలా చేశారన్నారు. కేంద్రం ఇచ్చిన రూ. 3, 600 కోట్లు కూడా రైతుల ఖాతాల్లో జమ చేయలేని నిర్వాకం జగన్‌దన్నారు. 2024?25లో కూటమి ప్రభుత్వం 7.65 లక్షల మంది రైతుల వద్ద నుంచి రూ.12,857 కోట్లకు ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో వారి ఖాతాల్లో నగదు జమ చేసిందని గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ కింద రూ.3,174 కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశారని వివరించారు. త్వరలో రెండో విడత నిధులు కూడా రానున్నాయని పేర్కొన్నారు.

# సంక్షేమానికి 'తాళం'

## బకాయిల భారమే కారణమా?

**తెలంగాణలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, సంక్షేమ హామీలు పక్కన పెడితే, పాత ప్రభుత్వ పథకాల అమలులో కూడా తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా, విద్యార్థులకు సంబంధించిన ఉపకారవేతనాలు (ఫీజు రీయింబర్స్‌మెంట్) నిధుల విడుదల విషయంలో చూపిన నిర్లక్ష్యం, రాష్ట్రంలోని 2,500కు పైగా వృత్తి విద్యా కళాశాలలు మూతపడే పరిస్థితికి దారితీసింది. ప్రభుత్వం కళాశాలలకు చెల్లించాల్సిన బకాయిలు రూ. 10,000 కోట్ల నుంచి రూ. 12,000 కోట్ల వరకు పేరుకుపోయినట్లు సమాచారం. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగానే, ప్రతి మహిళకు రూ. 2,500 నగదు సాయం, తులం బంగారం వంటి ప్రధాన ఎన్నికల హామీలు నేటికీ నేరవేరలేదు. ఈ వైఫల్యం, లక్షలాది విద్యార్థులు, మహిళల జీవితాలపై ప్రభావం చూపుతూ, ప్రభుత్వ నిబద్ధతపైనే ప్రశ్నార్థకం వేస్తోంది.**






### ఉపకారవేతనాల బకాయిల భారతం..

విద్యార్థులకు ఉపకారవేతనాలు, బోధనా రుసుములకు (ఫీజు రీయింబర్స్‌మెంట్) సంబంధించి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు రూ. 10,000 కోట్లకు పైగా పేరుకుపోవడం రాష్ట్ర చరిత్రలోనే దారుణం. ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం రూ. 200 కోట్ల నుంచి 300 కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకుంద ని ఆరోపణలు వస్తున్నాయి. నిధులు అందకపోవడంతో లెక్చరర్లకు జీతాలు ఇవ్వలేక, కళాశాలల నిర్వహణ ఖర్చులు భరించలేక, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2,500 కళాశాలలు మూతపడ్డాయి. ఇది 25 లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తోంది.

### ప్రభుత్వ మొండి వైఖరి..

కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని పదే పదే వేడుకున్నా, మంత్రులు, విద్యాశాఖ, ఆర్థిక శాఖ మంత్రులు (రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క) మొహం చాటేయడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనం. ముఖ్యమంత్రి తాను పేదరికం నుంచి వచ్చానని చెప్పడం కేవలం మాటలకే పరిమితమైంది కానీ, లక్షలాది పేద విద్యార్థుల చదువు ఆగిపోతున్నా పట్టించుకోకపోవడం, నిరంకుశ వైఖరిని సూచిస్తోంది.

### హామీల వైఫల్యంపై ప్రభావం..

ఉపకారవేతనాల బకాయిలు చెల్లించకపోవడానికి ప్రధాన కారణం ఆర్థిక ఇబ్బందులే. నిధులు లేకపోవడం వల్లే ఎన్నికల్లో ఇచ్చిన అతిపెద్ద హామీలైన మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2,500 నగదు సాయం మరియు తులం బంగారం హామీలు కూడా నేటికీ అమలు కాలేదు. సంక్షేమం కోసం కేటాయించాల్సిన నిధులను నిలిపివేసి, ముఖ్యమంత్రి, మంత్రులు దుబారా ఖర్చులు పెంచడం, సరైన నిర్వహణా సామర్థ్యం లేకపోవడం వల్లే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఈ సంక్షోభంలో కూరుకుపోయిందని విమర్శలు వస్తున్నాయి.

### విద్యకు ప్రాధాన్యత లేదా..

ప్రభుత్వం సంక్షేమం కంటే, కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టమవుతోంది. విద్యార్థుల ఉపకారవేతనాల బకాయిలను పట్టించుకోకుండా, మెఘా కృష్ణారెడ్డి వంటి పెద్ద కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయడం, ప్రభుత్వానికి ఏది ముఖ్యమో తెలియజేస్తోంది. డబ్బులు లేకపోతే లేవని నిజాయితీగా చెప్పకుండా, కళాశాలలపై విజిలెన్స్ దాడుల పేరుతో బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి.

### విశ్వాసం కోల్పోతున్న ప్రభుత్వం..

విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఉపకారవేతనాల బకాయిలు, మహిళలకు ఇచ్చిన రూ. 2,500 మరియు తులం బంగారం వంటి ప్రధాన హామీలు అమలు కాకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడం ప్రారంభించిందని స్పష్టం చేస్తోంది. ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం మానుకొని, తక్షణమే బకాయిలు విడుదల చేయాలి. లేదంటే విద్యార్థులు, మహిళలు తమ భవిష్యత్తు కోసం ప్రభుత్వంపై నిరంతరం నిలదీయడం, ఈ ఎన్నికల ముఖ్య అంశంగా మారుతుంది.

ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9640466464



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించేది కాయం



● మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

**వరంగల్ నవంబర్ 4. (సమయం న్యూస్) :** మధురానగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి,స్థానిక నాయకులకు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన అనంతరం..! మధురానగర్ కాలనీలోని "130 నుండి 140 బూత్ లలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో చేస్తూ గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ ప్రచార కార్యక్రమంలో దూసుకువెళ్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుఈ ప్రచార స్థానిక మధురానగర్ నాయకులు % పాలకుర్తి నియోజకవర్గం నుంచి జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్య కర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కొడంగల్ మండల వ్యవసాయ అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన శ్రీలత



**కొడంగల్ మండలం, నవంబర్,04(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల వ్యవసాయ అధికారిణిగా శ్రీలత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం, పంట ఉత్పాదకత పెంపు, మరియు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే రైతు మిత్రులు, వ్యవసాయ సహాయక సిబ్బంది, మరియు ఇతర విభాగాల సమన్వయంతో మండలంలోని వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నారాయణ రావు చిత్ర పటానికి నివాళులు అర్పించిన కొడంగల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



**కొడంగల్, నవంబర్,04(సమయం న్యూస్) :** హైదరాబాద్ లో మాజీ మంత్రి బీ ఆర్ ఎస్ పార్టీ అగ్ర నేత హరీష్ రావు తండ్రి నారాయణ రావు కొద్దీ రోజుల క్రితం మరణించిన సందర్బంగా మంగళవారం వారి నివాసం కొకపేటలో టి హరీష్ రావుని కలిసి వారి తండ్రి చిత్ర పటానికి నివాళులు అర్పించిన కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ ఆర్ మధుసుధన్ యాదవ్, దౌల్తాబాద్ నరోత్తం రెడ్డి, కృష్ణ రెడ్డి, మద్దూర్ ఎండి సలీం,కోస్గి శసం రామకృష్ణ,గవినోళ్ళ వీరారెడ్డి,,నరేష్ ఉన్నారు.

## పటాన్ చెరులో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**పటాన్ చెరు, సెప్టెంబర్ 4(సమయం న్యూస్) :**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పటాన్ చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు చెందిన 19 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 7 లక్షల 22 వేల 500 రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్ లేకుండా డీజే వాడితే కఠిన చర్యలు

● ఎస్ఐ మానస.



**రాయపోల్,నవంబర్4:** పండుగలు,పెళ్లిళ్లు, ఊరేగింపులు వంటి కార్యక్రమాల్లో పర్మిషన్ లేకుండా డీజే సౌండ్ సిస్టమ్స్ వాడితే కఠిన చర్యలు తప్పవని రాయపోల్ ఎస్ఐ మానస హెచ్చరించారు. మంగళవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున శబ్ద కాలుష్య నియంత్రణ చట్టం ప్రకారం రాత్రి 10 గంటల తర్వాత నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్‌స్పీకర్లు లేదా డీజే వాడకూడదని తెలిపారు. అనుమతి లేకుండా డీజే వాడినట్లయితే పరికరాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. పండుగలు, ఉత్సవాల సందర్భాల్లో పోలీస్ స్టేషన్ లో ముందస్తు అనుమతి తీసుకోవాలని ప్రజలకు సూచించారు. శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడం అందరి బాధ్యతని ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

# చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ

● ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం, నవంబర్ 4:( సమయం న్యూస్ ) :** నీటి వనరుల్లో చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో మంగళవారం చేప పిల్లల పంపిణీపై మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఇంచార్జ్ కలెక్టర్, సంబంధిత మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో చేప పిల్లల పంపిణీ విడుదల పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. కాలుష్యం అధికంగా ఉన్న నీటి వనరులలో, వరద అధికంగా వస్తూ ఓవర్ ఫ్లో అవుతున్న నీటి వనరులలో చేప పిల్లలను వెంటనే విడుదల చేయవద్దని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 882 చెరువులలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. 35 -40 ఎం.ఎం., 80-100 ఎం.ఎం. సైజ్ చేప పిల్లలు నీటి వనరుల ఆధారంగా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.

ఎంపిడిఓ, ఇరిగేషన్ ఏఈ, మండల వ్యవసాయ అధికారి, ఫిషరిస్ కో ఆపరేటివ్, ఆపరేటివ్ సోసైటీ అధ్యక్షులు, మత్స్యకార సంఘాల సభ్యులతో మండల స్థాయి కమిటీలు, పంచాయతీ కార్యదర్శి, ఏ.ఈ.ఓ, ఫిషరీస్ కో ఆపరేటివ్ సభ్యులతో గ్రామ కమిటీలను గురువారం నాటికి ఏర్పాటు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో వేసే చేప పిల్లల పంపిణీ వివరాలు టీ-మత్స్య యాప్ లో నమోదు చేయాలని అన్నారు. నీటి వనరుల్లో నిర్దిష్ట సంఖ్య, సైజ్ లో చేప పిల్లలు విడుదల చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. 35 - 40 ఎం.ఎం. చేప పిల్లల ప్యాకేట్స్ మండలానికి వస్తాయని, వాటిని ర్యాండెంగా క్రాస్ చెక్ చేసి నిర్దిష్ట సంఖ్యలో చేప పిల్లలు ఉన్నాయా లేదా ధృవీకరించుకోవాలని అన్నారు. ప్యాకెట్ లో ఆక్సిజన్ సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. నీటి వనరుల్లో చేపలు విడుదల చేసే సమయంలో కమిటీ సభ్యులు, మత్స్యకారులు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. మత్స్య కార కో ఆపరేటివ్ సోసైటీ సభ్యులతో చర్చించి చేప పిల్ల లు విడుదల షెడ్యూల్ తయారు చేసుకొని 15 రోజులలో చేప పిల్లల విడుదల పూర్తి అయ్యేలా చూడాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చేప పిల్లల విడుదలకు సంబంధించి నివేదిక రూపోందించాలని అన్నారు. జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, వ్యవసాయ శాఖ ఏడిఏలు, నీటిపారుదల శాఖ అధికారులు, ఎంపీడీఓలు, మత్స్య శాఖ ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుని పాత్ర కీలకం

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4: ( సమయం న్యూస్ )**

పాఠశాలల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర మరియు వారి కృషి కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం సుజాతనగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షించారు. స్వచ్ఛత కాంపైన్ 5.0 కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన శుభ్రతా చర్యల గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ రోజున పాఠశాలలో ఏ ఏ పనులు చేపట్టారు అని ఉపాధ్యాయులను అడిగి , ఈ రోజున చేయవలసిన పనులు సక్రమంగా జరగకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

,ప్రభుత్వం చేపడుతున్న ప్రతి విద్యా కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సమన్వయంతో, విద్యార్థుల భాగస్వామ్యంతో, తల్లిదండ్రుల సహకారంతో అమలు చేసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి అనేది కేవలం భవన నిర్మాణం లేదా వసతుల పెంపు కాదు, అది ఒక సమగ్ర ప్రక్రియ. అందులో ప్రధానోపాధ్యాయుడు కీలక నాయకత్వ పాత్ర పోషించాలి. విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం ఇవన్నీ ప్రధానోపాధ్యాయుని దిశానిర్దేశంపై ఆధారపడి ఉంటాయి, అని అన్నారు. పాఠశాలలోని టాయిలెట్లను పరిశీలించిన కలెక్టర్, కొన్ని



టాయిలెట్లు మూసివేసి తాళం వేసి ఉంచినట్లు గమనించి అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం అందుబాటులో ఉన్న వసతులను వినియోగించకపోవడం నిర్లక్ష్యమని పేర్కొని, వెంటనే టాయిలెట్లను తెరిచి మరమ్మతులు పూర్తి చేయాలని పాఠశాల మేనేజ్మెంట్ గ్రాంట్ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి సౌకర్యం తగిన విధంగా లేని విషయం గమనించిన కలెక్టర్, పాఠశాలలో కొత్త బోర్ వేయడం కోసం తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని విద్యాశాఖాధికారి మరియు మిషన్ భగీరథ ఈ ఈ కు ఆదేశించారు. విద్యార్థులకు నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పీఎం శ్రీ పాఠశాల కావడంతో, ఆటస్థల అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించి, విద్యార్థుల క్రీడా ప్రతిభను పెంపొందించే దిశగా అన్ని ఆటలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని, క్రమశిక్షణతో పాటు సమూహ భావన కూడా పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణం బయట నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రంను కూడా ఆయన పరిశీలించారు. భవనం చాలా లోతులో నిర్మించబడినందున వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉందని గమనించి, సరైన ఎత్తు పెంచి మిగతా నిర్మాణ పనులు కొనసాగించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. భవిత కేంద్రాలు పాఠశాలలకు విలువైన వనరుల కేంద్రాలుగా మారాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, కాబట్టి వాటి నిర్మాణం నాణ్యతతో కూడినదిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడి, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, మరియు విద్యార్థుల ప్రతిభను పెంపొందించే పద్ధతులపై చర్చించారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల స్థాయిలో మార్పు తీసుకురాగలడని, వారి కృషితోనే ప్రభుత్వ పాఠశాలలు మరింత ఆదర్శవంతమైనవిగా మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో పాల్గొన్న సహాయ వ్యవసాయ సంచాలకులు కే శంకర్ రాథోడ్

● ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఎడిఎ కే శంకర్ రాథోడ్



**దుద్యాల మండలం, నవంబర్,04(సమయం) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం ప్రోగ్రాం లో దుద్యాల మండలం లోని పోలేపల్లి రైతు వేదిక నుంచి కొడంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు కే శంకర్ రాథోడ్ పాల్గొనడం జరిగింది. ఈ యొక్క రైతు నేస్తం ప్రోగ్రాం లో వ్యవసాయ శాఖ మాత్యులు భూసార పరీక్షల సంబంధించిన పరీక్ష ఫలితాల కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఎ డి ఎ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు పంటలు వేసుకునే ముందు భూసార పరీక్షలను తప్పనిసరిగా విజ్ఞప్తి చేశారు భూసార పరీక్షల ఆధారంగా మరియు వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు సూచనల మేరకు ఎరువులు వాడినట్లయితే పంటలు అధిక దిగుబడులు సాధించవచ్చని ఈ యొక్క రైతు దేశం ప్రోగ్రాం ద్వారా రాష్ట్ర రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. తరువాత ఆయిల్ పాం సాగు విధానంపై మరియు యాసంగిలో వేరుశెగ పంటపై సస్యరక్షణ చర్యల గురించి సంబంధిత శాస్త్రవేత్తలు రైతులకు సూచనలు చేశారు. అనంతరం పోలేపల్లి గ్రామంలోని ఎరువుల దుకాణాలను సాయవైశ్యశించాలకులు తనిఖీ చేశారు. ఎరువులు ఈపాస్ మెషిన్ మరియు ఎరువుల రిజిస్టర్ లను గ్రౌండ్ నిల్వలను తనిఖీ చేశారు. ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారానే రైతులకు విక్రయించాలని సంబంధిత డీలర్లకు సహా వ్యవసాయ సంచాలకులు ఏడిఏ సూచనలు చేశారు. స్టాక్ బోర్డు, ధరల పట్టిక లను తప్పనిసరిగా మైంటైన్ చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మానికేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో రూ. 7.20 కోట్ల
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు, సెప్టెంబర్ 4(సమయం న్యూస్):** కాలనీలలో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం అని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో రూ. 7 కోట్ల 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఘనపూర్, కర్దనూరు, వెలిమల, తెల్లాపూర్ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, యుజిడీలు, ప్రహరీ గోడల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని, అన్ని కాలనీల్లో మౌలిక వసతుల మెరుగుదలే ప్రభుత్వ ప్రాధాన్యత అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు సోమి రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కాశిరెడ్డి, కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రం

- మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను
- ప్రారంభించిన శాసన సభ పతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా, నవంబర్,04(సమయం న్యూస్) :** పత్తి విక్రయించడానికి వచ్చే రైతులను మిల్లు ల యాజమాన్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని, అకాల వర్షం కారణంగా, ప్రస్తుత తేమ 8శాతం నుండి 14 శాతం వరకు ఉండే విధంగా సి సి ఐ వారు వెసులుబాటు కల్పించాలని తెలంగాణా రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారము అయ్యప్ప కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రం మరియు మార్కెట్ యార్డు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రములను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని...నాణ్యత పేరిట తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. పత్తి రైతులకు ఇబ్బంది కలగొద్దు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా, తేమ శాతం వంటి కారణాలతో వారి పత్తిని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి కాకుండా తగువిధంగా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, సిసిఐ అధికారులకు తెలిపారు. 2025-26 సంవత్సరానికి పత్తి కనీస మద్దతు ధర రూ.8,110/- గా నిర్ణయించడము జరిగినదని,జిల్లా వ్యాప్తముగా మొత్తం 2,46,131 ఎకరాలలో పత్తి సాగు చేయడము జరిగిందని, సుమారు 2,46,725 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి అంచనా వేయడము జరిగిందన్నారు.జిల్లావ్యాప్తంగా 50 వేల మంది రైతులు పత్తి ని సాగు చేస్తున్నారని,వికారాబాద్ జిల్లా లో మొత్తం (14) పత్తి మిల్లుల ద్వారా మొత్తం (14) సి సి ఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు. తేమ శాతము 8% నుండి 12% గా ఉంటే మద్దతు ధర రూ.8,110/- నుండి 7,785/- వరకు లభించును. కేంద్రప్రభుత్వము స్లాట్ బుకింగ్ విదానము కపాస్ కిసాన్ యాప్ (KAPAAS KISAAN APP) ద్వారా పత్తి కొనుగోలు చేయుటకు నిర్ణయించడము జరిగినది. దీని ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము, అన్ని జిల్లాల యందు రైతులకు అవగాహన కొరకై ఎ ఇ ఓ లు మరియు వ్యవసాయ అధికారుల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించాలని, అన్ని గ్రామాల యందు కరపత్రాల ద్వారా మరియు మీడియా ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ స్లాట్ బుకింగ్ విదానములో ప్రస్తుతము ఎకరాకు 11 క్వింటాల్ల పత్తి ని విక్రయించే వెసులుబాటు ఉండేది. కానీ కేంద్రప్రభుత్వము తేది. 06.11.2025 నుండి ఎకరాకు 7 క్వింటాల్ల పత్తి ని మాత్రమే విక్రయించడానికి నిర్ణయము తీసుకున్నదని తెలిపారు. ప్రస్తుతము ఇప్పటివరకు 566 రైతుల నుండి 1055.88 పత్తిని కొనుగోలు చేయడము జరిగినదని తెలిపారు.అనంతరము క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిదిలో 34 వార్డులకు సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సి ఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించి చెక్కుల పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగా నాయక్, ఆర్ డి ఓ వాసు చంద్ర,మార్కెటింగ్ అధికారి సారంగపాణి,వ్యవసాయ అధికారి రాజారత్నం, తహసిల్దారు లక్ష్మి నారాయణ, డి సి సి బి డైరెక్టర్ కిషన్ నాయక్, మిల్లు యజమాని వెంకటేశ్వర్ రెడ్డి, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# హోం గార్డ్ అధికారి సిహెచ్. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాము.

- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి,ఐపీఎస్.



**వికారాబాద్, నవంబర్,04(సమయం న్యూస్) :** మంగళవారం జిల్లా పోలీస్ కార్యలయం లోని ఏంటి సెక్షన్ (మోటార్ ట్రాన్స్‌పోర్ట్ సెక్షన్) లో విధులు నిర్వహిస్తూ, అకాల మరణం చెందిన హోం గార్డ్ అధికారి సిహెచ్. శ్రీనివాస్ కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ పరామర్శించి, వారికి అండగా ఉంటామని పూర్తి భరోసా కల్పించారు. శ్రీనివాస్ హఠాత్తు మరణం తమను తీవ్రంగా కలచివేసిందని, ఇది పోలీస్ శాఖకు కూడా తీరని లోటు అని ఎస్పీ పేర్కొన్నారు.మృతుని మరణానికి సంబంధించి ఉన్న అనుమానాలు, ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, శ్రీనివాస్ విధులు నిర్వహిస్తున్న ప్రాంతంలో కరెంట్ షాక్‌కు గురై మరణించారా లేదా మరేదైనా ఇతర కారణంతో మృతి చెందారా అనే విషయంపై దర్యాప్తు జరుగుతోందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కేసులో వాస్తవాలు తెలుసుకోవడానికి శాస్త్రీయ పద్ధతి అయిన %ూవీజు% (పోస్ట్ మార్టం ఎగ్జామినేషన్) తుది నివేదిక కీలకం అవుతుందని, ఆ నివేదిక వచ్చేవరకు ఎలాంటి ముందస్తు నిర్ధారణకు రావద్దని ఎస్పీ సూచించారు.ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ఎవరూ కూడా అధైర్యపడకుండా, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటామని, కేసు దర్యాప్తు విషయంలో మరియు శాఖ పరమైన సాధ్యమైన అన్ని విధాలా సహకారం అందించడానికి తాము అందుబాటులో ఉంటామని కె నారాయణరెడ్డి, ఐపీఎస్ వ్యక్తిగతంగా హామీ ఇచ్చారు.

జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, ఇతర అధికారులు కుడా పాల్గొన్నారు .

# మరోదారి లేక..

## కల్లాలు లేక రహదారులపైనే కుప్పలు గా వడ్లు.



**రాయపోల్,నవంబర్4:** వరి కోతలు ప్రారంభమవుతున్న దృశ్య ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను అమ్మడానికి మాత్రం రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారు.పంట చేతికొచ్చిన ప్రతిసారి గ్రామాలలో కల్లాలు లేక పొలాల పక్కన ఉన్న రోడ్లపైనే వడ్లను ఎండబోసుకోవాల్సి వస్తుంది.దీంతో పలుచోట్ల రోడ్డు ప్రమాదాలు సంభవి స్తున్నాయి.దీనికి శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని రైతులు, వాహనదారులు కోరుతున్నారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని అనాజిపూర్, మంతూర్, చిన్న మాసాన్ పల్లి మండల కేంద్రం రాయపోల్ లో ఎక్కడ చూసినా రహదారులపైనే ధాన్యం రాశులు కనిపిస్తున్నాయి.కారణం కోతల సీజన్ వచ్చినప్పటికీ ప్రభుత్వం ఇంకా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వడ్లు కొనుగోలు చేయకపోవడం. మండలంలోని అనాజి పూర్ నుండి మంతూరు తొగుట మండలం వెంకట్రావు పేట వరకు రహదారులపైనే ధాన్యంరాశులు అధికంగా కనిపిస్తున్నాయి.

**అదమరిస్తే అంతే...**మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం రాశులను పగటిపూట రోడ్డుపై ఆరబెట్టి సాయంత్రం వేళల్లో మళ్ళీ కుప్పలుగా చేసి టార్పాలిన్ కవర్లు కప్పి బండ రాళ్లు కర్రలు పెడుతున్నారు.దీంతో రాత్రి వేళల్లో ధాన్యం కుప్పలను ఢీకొని పలువురు మృతి చెంది మరి కొందరు ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాగే వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు రాకపోకలకు అంతరాయం కలుగుతుంది.

**తప్పని తిప్పలు...**రాయపోల్ మండలంలో కొనుగోలు కేంద్రాలకు పక్కా స్థలాలు, రైతులకు కల్లాలు లేకపోవడంతో రైతులకు ధాన్యం ఆరబెట్టేందుకు తిప్పలు తప్పడం లేదు. పండించిన పంటలను దగ్గరలో ఉన్న రోడ్డు పైన ధాన్యం కుప్పలుగా పోసి... టార్పాలిన్ కవర్లతో కప్పి అవి గాలికి ఎగిరిపోకుండా బండరాళ్లను,కర్రలను పెడుతు పంటలను కాపాడుకుంటున్నారు. అధికారులు వెంటనే ఆరబెట్టిన ధాన్యాన్ని వెంట వెంట వెంటనే కొనుగోలు చేసి రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు చేపట్టాలన్నారు.

# జూబ్లీహిల్స్ బిజెపి నియోజకవర్గ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం ప్రచారాన్ని ముమ్మరం

- చేసిన శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి నవంబర్ 4 సమయం న్యూస్. :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రదీప్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ ముమ్మరంగా ప్రచారం ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఆయన వెంబడి శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళా మోర్చా కన్వీనర్ కొత్తపల్లి పద్మ. మేరీ సాలో మూన్. రాఘవేంద్రరావు. షేక్ పేట డివిజన్ అధ్యక్షులు రాకేష్. మంగళవారం ఉదయం బిజేఆర్ కాలనీ. అంబెడ్కర్ నగర్ కాలనీ. లక్ష్మీ నగర్ కాలనీలలో డబ్బులతో కాలనీలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో ఇంటింటా తిరిగి బిజెపి అభ్యర్థి స్టిక్కర్లను అతికించారు. అనంతరం మారబోయిన రవికుమార్ యాదవ్ కాలనీలోని ప్రజలకు బిజెపి పార్టీకి ఓటు వేయాలని కోరారు.

### రోడ్డు ప్రమాదంలో చనిపోయిన తారాబాయ్ కుటుంబానికి ప్రభుత్వం తరపున ప్రకటించిన ఏడు లక్షల రూ.నష్టపరిహారంతోపాటుగా

# తన స్వంతంగా లక్ష రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్



**వికారాబాద్, నవంబర్,04(సమయం న్యూస్)**

మీర్జా గూడ బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిధిలో ఉన్న దన్నారం తాండ శ్రీ రామ్ నగర్ కాలనీకి చెందిన తారాబాయ్ ఇంటిని మంగళవారము తెలంగాణా రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి సందర్శించారు.తారాబాయికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రకటించిన ఏడు లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటుగా తన స్వంతంగా లక్ష రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ. నిన్నటి బస్సు ప్రమాదం దురదృష్టకరం, చనిపోయిన మనిషిని తీసుకురాలేం, ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించింది. ఈరోజు ఆ మొత్తానికి సంబంధించిన చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. అదేవిధంగా నా వంతు సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించానన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుదీర్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర ,తహసిల్దార్ లక్ష్మీనారాయణ మరియు ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తల సమావేశం

- సీజనల్ వ్యాధులు(మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా)లాంటి
- వ్యాధులపై చర్చ-డాక్టర్ అమూల్య ప్రియదర్శిని



**దౌల్తాబాద్ మండలం, నవంబర్,04(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆశ కార్యకర్తల సమావేశం జరిగిందని పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ అమూల్య ప్రియదర్శిని తెలిపారు. ఇట్టి సమావేశం లో సీజనల్ వ్యాధులు ( మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా) లాంటి వ్యాధులపై చర్చించడం జరిగింది. ఇట్టి సమావేశం లో డాక్టర్లు, సౌమ్య, సంతోష్,రామకృష్ణ, స్నేహ సూపర్ వైజర్ రఫీ మరియు ఎం ఎల్ హెచ్ పి లు మాధవి, మంజుల, భీం శంకర్ మరియు ఏఎన్ ఎం'స్ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్ బిలాస్‌పూర్‌లో రెండు రైళ్లు ఢీ..

- రోడ్లు బాగుంటేనే యాక్సిడెంట్స్ ఎక్కువ అవుతాయి: ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి..

**హైదరాబాద్ నవంబర్04( సమయం న్యూస్).:** చేవెళ్ల బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఈ రోజుల్లో రోడ్లు బాగుంటేనే ఎక్కువ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని వెల్లడించారు. రోడ్లు మంచిగా లేకుంటేనే యాక్సిడెంట్స్ తక్కువ అవుతున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు. రోడ్లు ఖరబ్ వుండటం వల్ల వాహనాలు నెమ్మదిగా వెళ్లి ప్రమాదాలు తక్కువగా జరుగుతాయని అన్నారు. కాగా, నిన్న జరిగిన మీర్జాగూడ రోడ్డు ప్రమాదం గత %దీ=ూ% ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనేనని ఆయన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే..

# గడప గడపకు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి.


- శేరిలింగంపల్లి బీజేపీ అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి
- రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.



**జూబ్లీహిల్స్ నవంబర్ 4 సమయం న్యూస్.** : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్ పేట్ డివిజన్.అంబేద్కర్ నగర్, లక్ష్మీ నగర్ కాలనీలలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి, బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బి..ఆర్ ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని, పేద ప్రజలకు ఒక్క డబుల్ బెడ్రూం ఇళ్లు కూడా కేటాయించింది లేదని ,6 అబద్ధాలు , 66 మోసాలు తో గద్దెనెక్కిన ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి కొన్నిటిని కూడా సరిగా అమలు చేయలేక చేతులెత్తేసిన ఏకైక ప్రభుత్వమని,మహిళలకు పెళ్లికి రూ.లక్ష రూపాయిల డబ్బు, తులం బంగారం, నెలకు 2500 ఊసే ఎత్తడం లేదన్నారు, విద్యార్థులకు , యువతకు, 5 లక్షల విద్య భరోసా కార్డ్ , ప్రతి విద్యార్థినీకి స్కూటీ, 4 వేల నిరుద్యోగ భృతి హామీలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు, జాబ్ క్యాలెండర్ తో రూ.2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తా అన్నారు ఇంతవరకు ఎన్ని చేశారని నిలదీశారు, రోడ్ల విస్తరణ డ్రైనేజ్ లైన్ల గురించి పట్టించుకునే నాధుడే లేదని అధికారులు , అధికార పార్టీ నాయకులు 2 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నిద్రావస్థ నుండి ఇంకా బయటకి రాలేదని మండి పడ్డారు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే రాబోయే ఉపఎన్నికల్లో కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్ , రాఘవేంద్ర రావు, వసంత్ యాదవ్, వరలక్ష్మీ, పద్మ, నరేష్ ముదిరాజ్, శ్యామ్, మేరీ, దయాకర్ , రాజేష్ గౌడ్ ,మరియు కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహ భవనాల నిర్మాణాలకు రూ .13.15 కోట్లు నిధులు మంజూరు

-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి జిల్లా నవంబర్ 4 (సమయం) :** వనపర్తి ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహ భవనాల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ .13.15 కోట్లు నిధులు మంజూరు చేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగా బలోపేతం చేసేదిశగా విద్యార్థులకు కాస్మెటిక్స్ చార్జీలు పెంపు,పాఠశాలల భవన,ప్రహరీ,వంటశాలాల నిర్మాణంతో పాటు మౌళిక వసతుల కల్పన చెప్పంటిందని,ఈ క్రమంలో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల బాలుర,బాలికల వసతి గృహా భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు.ఇందుకు సహకరించిన ఉమ్మడి మహబూబ్ నాగర్ ఇంచార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరి , నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి లకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సదర్ ఉత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి




**పటాన్ చెరు, గుమ్మడిదల, సెప్టెంబర్ 4(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీలో సోమవారం రాత్రి యాదవ సోదరుల ఆధ్వర్యంలో సదర్ పండుగను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు.పాడి పంటలు చక్కగా పండాలని గోవులను పూజించి దున్నపోతులను అలంకరించి ప్రత్యేక పూజలు , మంగళహారతులు ఇచ్చారు. దున్నపోతు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సదరు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న యాదవ సోదరులు అభినందించారు,సదర్ పండుగ మన సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మురళి యాదవ్, ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి,యాదవ సంఘం సోదరులు నారాయణ యాదవ్,లడ్డూ యాదవ్,దాసరి సాయి యాదవ్,మురళి యాదవ్,వాసు యాదవ్,బాబు యాదవ్,టింకు యాదవ్,శ్రీనాథ్ యాదవ్,బాలు యాదవ్,భాను యాదవ్, దీపక్ యాదవ్,నవీన్ యాదవ్,రాజు యాదవ్,వినయ్ యాదవ్,విజయ్ యాదవ్,యశ్వంత్ యాదవ్, సంఘం సభ్యులు మున్సిపల్ ప్రజలు పాల్గొన్నారు.

# నేరస్తులు చట్టం నుండి తప్పించుకోలేరు

- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని
- ప్రియునితో కలిసి భర్తను హతమార్చిన భార్య



**వనపర్తి జిల్లా నవంబర్ 4(సమయం) :** నేరం చేసిన నేరస్తులు చట్టం నుండి తప్పించుకోలేరని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఎస్పీ రావుల గిరిధర్ మిస్సింగ్/ మర్డర్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ లో బిజ్జి.చెన్నమ్మ తన సోదరుడు కేకుల కురుమూర్తి అక్టోబర్ 25 వతేది నుండి కనిపించడం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.డి.ఎస్.పి వెంకటేశ్వరరావు నేతృత్వంలో సీఐ కృష్ణయ్య టౌన్ ఎస్సై హరిప్రసాద్, చిన్నంబా ఎస్సై జగన్ మోహన్,వి.ఆర్ ఎస్.ఐ రాము,టౌన్ సెకండ్ ఎస్సై శశిధర్, చ దర్యాప్తు ప్రారంభించారు.ఈ క్రమంలో భర్త తప్పిపోయాడని భార్య నాగమణి ఫిర్యాదు చేయాల్సింది పోయి,నాగర్ కర్నూల్ లో నివాసం ఉంటున్న కురుమూర్తి సోదరి చెన్నమ్మ ఫిర్యాదు ఇవ్వడంపై పోలీసులకు అనుమానం కలగడంతో మిస్సింగ్ కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు.కేకుల మన్నెమ్మ (మృతుని భార్య) అదుపులో తీసుకొని విచారించగా.తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడన్న కారణంతో ప్రియుడు బుల్లెట్ శ్రీకాంత్ అలయాజ్ నందిమల్ల శ్రీకాంత్ తో కలిసి భర్త కురమూర్తిని టవల్తో బిగించి ఊపిరాడకుండా హత్యకు పాల్పడ్డారని నేరం ఒప్పుకుంది.నిందితులను ఇద్దరినిఅదుపులోతీసుకొని విచారించగా 25 మధ్యాహ్నం తాము హత్య చేసి, వాహనంలో శ్రీశైలం ప్రాజెక్టు పవర్ సమీపంలో కృష్ణ నీటిలో మృతదేహాన్ని పడేసామని ఒప్పుకున్నారు.అక్టోబర్ 2వతేది శ్రీశైలం కాలువ నీటిలో మత్స్యకారుల వలలకు గుర్తు తెలియని మృతదేహం చిక్కిందన్న సమాచారం అందించారు.దర్యాప్తు బృందం సంఘటన స్థలం చేరుకొని, కుటుంబ సభ్యులు తెలిపిన ఆనవాళ్ళ ప్రకారం ఆ మృతదేహం కేకుల కురుమూర్తిగా గుర్తించారు.నేరం ఒప్పుకున్నా వనపర్తి పట్టణానికి చెందిన నిందితులు మృతుడి భార్య కేకుల నాగమణి,ప్రియుడు నందిమల్ల శ్రీకాంత్ ను రిమాండ్ కు తరలించామని ఎస్పీ గిరిధర్ తెలిపారు.మర్డర్ కేసు ను చేదించిన ధర్యాప్తు బృందం అధికారులను,కానిస్టేబుల్ నవీన్ కుమార్ గౌడ్,శివాలను ఎస్పీ అభినందించి రివార్డులను ప్రకటించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తధ్యం

- నవీన్ యాదవ్ గెలుపు కోసం ఐఎన్టియుసి నేతల కృషి
- సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి



**పటాన్ చెరు, సెప్టెంబర్ 4(సమయం న్యూస్) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు.కాంగ్రెస్అభ్యర్థి బీసీ బిడ్డ నవీన్ యాదవ్ గెలుపు కోసం ఐఎన్టియుసి నేతలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కోల్కురి నర్సింహారెడ్డి మంగళవారం జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ షెట్కర్ గారిని కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం నర్సింహారెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ గారి నేతృత్వంలో బోరబండ ప్రాంతంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ఐఎన్టియుసి కార్మిక విభాగం పూర్తి స్థాయిలో ప్రచారంలో పాల్గొంటుందని తెలిపారు. బీసీ బిడ్డ నవీన్ యాదవ్ గెలిపించుకోవడమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రషీద్ అహ్మద్, నవారీ శ్రీనివాసరెడ్డి, ఆనంద్ రెడ్డి, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రోత్సాహంతో అంతర్జాతీయ స్థాయికి తెలంగాణ క్రీడలు

- తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్-2025 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం
- క్రీడల ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వాకిటి శ్రీహరి




**హైదరాబాద్, క్రీడా ప్రతినిధి, నవంబర్ 4:** ప్రభుత్వ ప్రోత్సాహక విధానాల వలన హైదరాబాద్ నగరం జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు కేంద్రబిందువుగా మారిందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో సోమవారం ప్రారంభమైన "తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్–2025" బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను మంత్రి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "క్రీడా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కూడా అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం" అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్ బ్యాడ్మింటన్ క్రీడకు హబ్‌గా నిలిచింది. అనేకమంది జాతీయ, అంతర్జాతీయ ఛాంపియన్లను తెలంగాణ ఇవ్వగలిగింది" అని అన్నారు.స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. "గత రెండేళ్లలో అనేక మెగా ఈవెంట్లను విజయవంతంగా నిర్వహించిన ఘనత స్పోర్ట్స్ అథారిటీకి దక్కింది" అని అన్నారు. పద్మ భూషణ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, "టోర్నమెంట్ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం, స్పోర్ట్స్ అథారిటీ సమన్వయం ప్రశంసనీయమైనది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డా. సోని బాలాదేవి, డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, డా. రవితేజ, అనిత, సుజాత, పద్మావతి, స్పెషల్ ఆఫీసర్ భాష పి.ఆర్.ఓ కాలేరు సురేష్, స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులు యు.వి.ఎన్. బాబు, వంశీధర్, లక్ష్మణ్, కె. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మీర్జాగూడ రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతులకు కొవ్వొత్తుల తో నివాళులు



**కొడంగల్ మున్సిపల్ (మం)నవంబర్,04(సమయం న్యూస్) :** బీజాపూర్–హైదరాబాద్ జాతీయ రహదారిపై మీర్జాగూడ దగ్గర జరిగిన బస్సు–టిప్పర్ ఘటనలో మృతిచెందిన వారికి కెడిపి జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల తో నివాళులర్పించారు. చనిపోయిన వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబ సభ్యులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు.కెడిపి జెఏసి నాయకులు గంటి సురేష్, ఎర్రన్ పల్లి శ్రీనివాస్, పవన్ కుమార్ లాహోటి, షాకిర్, యు.రమేష్ బాబు, భీమరాజు, సూర్య నాయక్, మాసాని వెంకటయ్య, ప్రవీణ్ కుమార్, రమేష్, అన్నారం సాయిలు, వెంకటయ్య, చిన్నయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# చెంచు కుటుంబాల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు.

**మహబూబ్ నగర్ నవంబర్04( సమయం న్యూస్).:** పి.ఎం జన్ మన్ కింద కింద చెంచు కుటుంబాలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గండీడ్, హన్వాడ, మహబూబ్ నగర్ రూరల్, మహమ్మదాబాద్, నవాబుపేట మండలంలోని 16 హ్యాబిటేషన్ లలో 481 కుటుంబాలకు పి. ఎం.జన్ మన్ పథకం సంతృప్త స్థాయి లో అందరికీ అందేలా అమలు చేయాలని అన్నారు. ఆధార్లు లేని వారికి ఆధార్, ఆయుష్మాన్ భారత్ కార్డులు, జన్ ధన్ అకౌంట్లు, క్యాస్ట్ సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు, పీఎం కిసాన్ క్రెడిట్ కార్డులు, పీఎం కిసాన్ నిధి,పి. ఎం . సమ్మాన్ నిధి,ప్రతి కుటుంబానికి అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును కచ్చితంగా తీసుకునేలా సూచించాలని, తహశీల్దార్ జనన ధృవీకరణ పత్రాల వారికి త్వరగా మంజూరు చేసేలా చూడాలని, వారికి జాబ్ కార్డు, ఆత్మీయ భరోసా, వృద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్, డిసేబుల్ పెన్షన్ వంటివి ఇవ్వాలని, హ్యాబిటేషన్ ల వద్ద జి.పి.భవనాలు బిల్డింగులు, ప్రైమరీ స్కూలు, హేబిటేషన్లకు వెళ్ళేందుకు రోడ్డు, మంచినీరు, విద్యుత్తు, అంగన్వాడీలు వంటివి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె జనార్ధన్,డి ఆర్ డి ఓ నరసింహులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, లిడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్ర శేఖర్,సంబంధిత తహసిల్దార్లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నవంబర్ 15లోగా ఉపకారవేతనాల ప్రాసెసింగ్ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ నవంబర్04( సమయం న్యూస్) :** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాల విడుదల ప్రక్రియను ఈ నెల 15లోగా పూర్తిచేసి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ లాగిన్‌కు పంపించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 2023%-24, 2024-25, 2025-%26 విద్యా సంవత్సరాలకు సంబంధించిన పోస్ట్, ప్రీ-మెట్రిక్ ఉపకారవేతనాల పురోగతిని సమీక్షిస్తూ కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డిసెంబర్ 31 తర్వాత లావాదేవీలు నిలిచిపోతాయని, ఈ లోపు విద్యార్థుల వివరాలు E-PASS లాగిన్‌లో నమోదు చేయకపోతే సంబంధిత ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి బ్యాంకు ఖాతా ఆధార్‌తో సీడ్ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం నుంచి ప్రైవేట్ పాఠశాలల్లో 9వ, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు కూడా ఉపకారవేతనాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వారి కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలను మించరాదని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 4,900 మంది విద్యార్థులు అర్హులుగా గుర్తించడం జరిగిందని, వారిని వెంటనే E-PASS లాగిన్‌లో నమోదు చేయాలని మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత కుమారి, జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి గణేష్ జాదవ్, పోస్టల్ బ్రాంచ్ అధికారి రాజేష్ పాల్గొన్నారు.



# పాఠశాలల నిర్వహణ మెరుగుపడాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- విద్యాశాఖ పనితీరుపై సమీక్ష

**నిజామాబాద్, నవంబర్ 04 ,( సమయం న్యూస్).:** ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ తీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం అన్ని మండలాల ఎం.ఈ.ఓలతో విద్యా శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని అన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను బోధిస్తూ, ఫలితాలు గణనీయంగా మెరుగుపడేలా చూడాలన్నారు. ప్రత్యేకించి పదవ తరగతిలో ఉత్తీర్ణత మెరుగుపడాలన్నారు. పాఠశాలల్లో మంజూరయ్యే అభివృద్ధి, మరమ్మతు పనులకు సంబంధించిన పూర్తి వివరాలు ఎం.ఈ.ఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలిసి ఉండాలని అన్నారు. అప్పుడే వారు ఆ పనులను పర్యవేక్షిస్తూ, నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడగల్గుతారని కలెక్టర్ అన్నారు. ఏయే పనులకు ఎన్ని నిధులు కేటాయించబడ్డాయి, పనులు చేపట్టాల్సిన ఏజెన్సీ గురించి వివరాలు సేకరించి పనులు సకాలంలో చేపట్టేలా చొరవ చూపాలన్నారు. ఆయా పాఠశాలల్లో పెండింగ్ లో ఉండిపోయిన పనులను వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా, విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని అన్నారు. యూడైస్ లో వివరాలను నమోదు చేయడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును ఎఫ్.ఆర్.ఎస్ పద్ధతిన శత శాతం అమలు చేయాలని సూచించారు. లైబ్రరీ, కిచెన్ గార్డెన్ వంటి వాటిని ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. మిషన్ భగీరథ జలాలు ప్రతి బడికి అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ సదుపాయం, కంప్యూటర్ల మరమ్మతులు వంటి అంశాలపై దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ప్రభుత్వ బడులతో పాటు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లోనూ అందరు విద్యార్థులకు సంబంధించి అపార్ జెనరేట్ అయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఓపెన్ స్కూల్స్ లో ప్రవేశాలు గణనీయంగా చేపట్టారని, అదే స్ఫూర్తితో పాఠశాలల్లో కూడా పూర్తి స్థాయిలో అడ్మిషన్స్ జరిగేలా కృషి చేయాలన్నారు. ఈ సంవత్సరం తక్కువ మొత్తం ప్రవేశాలు జరిగిన పాఠశాలల్లో కనీసం వచ్చే విద్యా సంవత్సరంలో లక్ష్యానికి మించి అడ్మిషన్స్ జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ, నాణ్యమైన విద్యా బోధన అందించేలా కృషి చేయాలన్నారు. ఎక్కడైనా లోపాలు నెలకొని ఉంటే, వాటిని సవరించుకుని జిల్లాలోని అన్ని పాఠశాలల నిర్వహణ మెరుగుపడేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీ.ఐ.ఈ.ఓ రవికుమార్, డీ.ఈ.ఓ అశోక్, అన్ని మండలాల ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ పాఠశాలల హెచ్.ఎంలు పాల్గొన్నారు.



## పది సంవత్సరాల కృషికి ఫలితం పాలిటెక్నిక్ కళాశాల

- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు తన పదేళ్ల కృషి ఫలితమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడిగా పేరుగాంచిన పటాన్ చెరులో యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో గత పన్నెండు సంవత్సరాలుగా ప్రయత్నాలు జరిపిన ఫలితంగా పాలిటెక్నిక్ కళాశాల స్థాపన సాధ్యమైందని చెప్పారు.కళాశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఫర్నిచర్, కంప్యూటర్ ల్యాబ్ సదుపాయాలు, సిబ్బంది నియామకాలు పూర్తి చేశామని తెలిపారు.శాశ్వత భవనం నిర్మాణం కోసం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామంలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించబోతున్నామని, భవిష్యత్తులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయగలిగేలా భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మాదకద్రవ్యాలు, బెట్టింగ్ వంటి సామాజిక రుగ్మతలను తరిమికొట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు.

## డీ ఎం అండ్ హెచ్ ఓ వినతిపత్రం ఇచ్చిన ఎన్ హెచ్ ఎం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎల్.సురేష్ నాయక్.

- 2 నెలల పెండింగ్ వేతనాలు, ఏడు నెలల
- పి ఆర్ సీ ఏరియర్స్ తక్షణమే చెల్లించాలనీ డిమాండ్



**వరంగల్ నవంబర్ 4. (సమయం న్యూస్) :** పెద్దపల్లి జిల్లా4 నవంబర్ 2025 పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న 2 నెలల వేతనాలు చెల్లించాలని కోరుతూ మంగళవారం డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.వాణి శ్రీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎల్.సురేష్ నాయక్ మాట్లాడుతూ....ప్రతీ నెల 1వ తేదీనే వేతనాలు చెల్లించి, సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎన్హెచ్ఎం ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల సెలవులు మంజూరు చేయాలని, ఎన్.టి.ఈ.పి.లో పనిచేస్తున్న ఉద్యోగులకు పెట్రోల్ అలివేన్సులు టి.ఎ, డి.ఎ 3 సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నాయని వెంటనే ఇప్పించాలని, ఏ జిల్లాలో పని చేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు డిప్యూటేషన్లు మరియు ట్రాన్ఫర్లు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో పనిచేస్తున్న డి పి పీ ఎం ప్రభాకర్, ఎన్. టీ ఈ. పీ. గోపి, తిరుపతి, రవీందర్, శ్రీనివాస్ ,శ్రావణి , సురేందర్, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు అంజయ్య, సురేష్, పావని, మమత, సంపత్, పాల్గొన్నారు.

## జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- రైతుల ప్రయోజనాల దృష్ట్యా బంద్‌లో ఎవరూ పాల్గొనరాదు




**కొత్తగూడెం నవంబర్04( సమయం న్యూస్).:** జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, మరియు సిసిఐ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిన్నింగ్ మిల్లులను బంద్ చేయరాదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లులను యథాతథంగా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.జిల్లాలో 2, 3 రకాల సమస్యలు లేకపోవడంతో, బంద్ అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులు వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున, పత్తి కొనుగోలు మరియు ప్రాసెసింగ్ ప్రక్రియలో అంతరాయం కలగకుండా అన్ని మిల్లులు నిరాటంకంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు పత్తి తేమ శాతం 12% మించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు తేమ శాతం పై రైతులకు అవగాహన కల్పించి, పత్తి నాణ్యతను కాపాడే విధంగా సూచనలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ యార్డులలో పత్తి ఆరబెట్టడానికి తగిన సౌకర్యాలు కల్పించి, పత్తి తడివేయకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచించారు.రైతులు సమయానికి పత్తిని మార్కెట్‌కు తీసుకురావడంతో పాటు, మిల్లులు నిరాటంకంగా కొనుగోలు చేయడం ద్వారా జిల్లా వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థ సజావుగా కొనసాగుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి, సిసిఐ బయ్యర్లు, జిల్లా మార్కెట్ కమిటీల కార్యదర్శులు, మరియు జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల గుర్తింపు, పరిరక్షణకు శాఖల సమన్వయం అవసరం




**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్త గూడెం నవంబర్04( సమయం న్యూస్). :** పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, పర్యాటక అభివృద్ధి దృష్ట్యా చిత్తడి నేలల సంరక్షణ అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐ.డి.ఓ.సి కార్యాలయం సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ సమావేశం జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న చిత్తడి నేలల గుర్తింపు, భౌగోళిక సరిహద్దుల నిర్ణయం, వాటి పరిరక్షణ, అభివృద్ధి, మరియు సుప్రీం కోర్టు ఆదేశాల అమలుకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా చిత్తడి నేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయడం అత్యవసరం. ఇందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోపు గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలి అని తెలిపారు. "జిల్లాలో ప్రాథమికంగా 50 చెరువులను ఎంపిక చేసి, వాటిపై సమగ్ర సర్వే నిర్వహించాలి. వాటి భౌగోళిక సరిహద్దులను ఖచ్చితంగా నిర్ణయించి, క్షేత్ర ధృవీకరణ చెయ్యాలని ఆదేశించారు . గుర్తించిన చిత్తడి నేలల పరిధిలో ఎటువంటి నిర్మాణాలు, మానవ జోక్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. "చిత్తడి నేలలు పర్యావరణ సమతుల్యతకు కీలకమైన జీవ వ్యవస్థలు. ఇవి వర్షపు నీటిని నిల్వ ఉంచి భూగర్భ జలాలను పునరుత్పత్తి చేయడంలో, వన్యప్రాణుల నివాస స్థలాలుగా, మరియు పర్యాటక అభివృద్ధికి అనుకూల వాతావరణంగా పనిచేస్తాయి. అందువల్ల చిత్తడి నేలల స్వరూపాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని అన్నారు. వెట్ ల్యాండ్ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో పర్యాటక శాఖతో కలిసి చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, పర్యావరణ అనుకూల ప్రాజెక్టులను రూపొందించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా పంచాయతీ అధికారి అనూష మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కు నిర్ణిత తేమ శాతాన్ని తీసుకొని రావాలి.

● జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ నవంబర్04( సమయం న్యూస్).:** రైతులు పత్తిని మంచిగా అరబెట్టుకొని తేమ శాతం 8 నుండి 12 వుంటే మద్దతు ధర లభిస్తుందని, రైతులు ఇట్టి విషయాన్ని గమనించి మిల్లుకు మద్దతు ధర లభించే విధంగా పత్తి విక్రయానికి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. పత్తి లూజ్ గా ఎక్కువ మొత్తం లో తీసుకు రాకూడదని సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వి.సి.కాన్ఫరెన్స్ సమావేశ.మందిరం లో కాటన్ మిల్లు యజమానులు,సి.సి. ఐ అధికారులు,మార్కెటింగ్,పోలీస్,రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025-26 కాటన్ సీజన్ సంబంధించి %ూ1 ,ూ2, ూ%3 కింద విభజించబడిన కాటన్ మిల్లులు రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని మిల్లులు వెంటనే ప్రారంభించవలసినదిగా %జజ×% అధికారులకు సూచించారు. ఈ నెల 6న రాష్ట్ర జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ కొనుగోళ్ళ మూసివేయాలని పిలుపు నిచ్చిన నేపథ్యంలో మిల్లు యజమానులతో కలెక్టర్ ఈ సమావేశము ఏర్పాటు చేశారు. మిల్లులను మూయకూడదని, రైతులు తమ పత్తిని అమ్ముకొనులుకు ముందుగానే స్లాట్ బుక్ చేసుకున్నారని, వారికి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. జిల్లాలో (5) మిల్లులు ఉన్నాయని, వాటిలో నాలుగు ప్రారంభం అయినందున, మరి ఒక్క మిల్లు కూడా వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సి.సి. ఐ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం,ఆర్.డి.ఓ నవీన్,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్,మార్కెటింగ్ ఏ.డి.బాలమణి,సి.సి. ఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు, మార్కెట్ కమిటి కార్యదర్శులు పాల్గొన్నారు

# వరద నష్ట ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్ నవంబర్04( సమయం న్యూస్).:** వర్షా కాలం భారీ వర్షాలు కురిసి వరదలు సంభవి ంచినప్పుడు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో జరిగిన నష్టానికి సంబంధించి నివారణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత శాఖల అ ది, కా ం ౦ ల న ు ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో వివిధ విభాగాల ఇంజనీరింగ్ శాఖల అధికారులతో వరద నష్ట నివారణ చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన వరద నష్ట నివారణ పనులకు సంబంధించి వివరాలను ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. చేపట్టిన పనులను నిర్ణిత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులకు సంబంధించి సమాచారాన్ని అధికారులు కలెక్టర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. చేపట్టిన పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా నాణ్యవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా అన్ని రంగాల్లో ముందుండాలి

**జిల్లా కలెక్టర్ రాజార్షి షా**




**ఆదిలాబాద్ నవంబర్ 04( సమయం న్యూస్).:** జిల్లా యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు, యువత, కళాకారులు ఆకర్షణీయమైన సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లా అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యార్థి దశలోనే మంచి మార్గంలో నడవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అందుకే జిల్లాలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంను ప్రారంభిం చామని, ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో, జీవితంలో విజయం సాధించవచ్చని అన్నారు. ఉన్నత విద్యాపరంగా విద్యార్థులు ఐఐటీ, నీట్, జెఈ లాంటి జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంవారి స్టార్ 50, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, సంప్రదాయ కళల పట్ల యువతకు అవగాహన కల్పించాలన్నారు. గుస్సాడీ నృత్యానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళాకారులు పొందిన పద్మశ్రీ పురస్కారం మన గర్వకారణమని తెలిపారు. అలాగే మహువ లడ్డుకి ఇటీవల లభించిన జాతీయ స్థాయి గుర్తింపు, ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావన మన జిల్లాకు ప్రత్యేక గౌరవం తీసుకొచ్చాయని కలెక్టర్ గుర్తుచేశారు. మారుమూల ప్రాంతాల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ స్టాళ్లను కలెక్టర్ సందర్శించి విద్యార్థుల ప్రతి భను ప్రశం సించారు. శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా బిసి సంక్షేమ అధికారి రాజలింగు, డివైఎస్ఓ శ్రీనివాస్, అధికారులు, విద్యార్థులు, యువత, పోషకులు, కవులు, కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో బస్తీ దవాఖానకు 4 అంబులెన్సుల ఏర్పాటు

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హామీ మేరకు అమలు**



**కొల్లూరు నవంబర్04( సమయం న్యూస్).:** కొల్లూరు డబల్ బెడ్ రూమ్ కాలనీ లో బస్తీ దవాఖాన వద్ద అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేయడం కోసం నాలుగు అంబులెన్సులను, అంబులెన్స్ టెక్నీషియన్లతో కలిపి అందుబాటులో ఉంచినట్టు జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ నాగ నిర్మల తెలిపారు. ఇటీవల కొల్లూరు డబుల్ బెడ్రూమ్ కాలనీలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇచ్చిన హామీ మేరకు ఈ అంబులెన్సులు ఏర్పాటు చేసినట్లు డీఎం అండ్ హెచ్ఓ వివరించారు.

ఈ నాలుగు అంబులెన్సుల్లో రెండు పటాన్చెరువు ఏరియా ఆసుపత్రి నుండి పంపించగా, ఒకటి 108 అంబులెన్స్ కాగా, మరొకటి మెదక్ ఎంపీ రఘునందన్ విరాళంగా అందించినదని తెలిపారు. అంబులెన్సుల మానిటరింగ్ బాధ్యతలను బస్తీ దవాఖాన వైద్య అధికారి డాక్టర్ అర్చనా రెడ్డికి అప్పగించినట్టు పేర్కొన్నారు. అత్యవసర వైద్య సేవలు అవసరమైన సందర్భాల్లో బస్తీ దవాఖాన నుండి సమీప ప్రాంతాల ప్రజలకు సమయానుకూల చికిత్స అందించేందుకు ఈ అంబులెన్సులు కీలకంగా సహాయపడతాయని తెలిపారు.

కొల్లూరు 2% కాలనీలలో 10 చౌక ధరల దుకాణాల ప్రారంభం కొల్లూరు డబుల్ బెడ్రూమ్ కాలనీల్లో 4 అంబులెన్సుల ఏర్పాటుతో పాటు 10 చౌక ధరల దుకాణాలను మంగళవారం ఆర్డిఓ రాజేందర్, డీసీ ఎన్ఎస్ఏ లక్ష్మీభవాని, డీఎం సివిల్ సప్లైస్ అంబాదాస్ రాజేశ్వర్లతో కలిసి ప్రారంభించారు. డబుల్ బెడ్రూమ్ కాలనీ ఫేస్-1లో రెండు చౌక ధరల దుకాణాలు, ఫేస్-2లో ఎనిమిది దుకాణాలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎం సీఎస్సీ, డీసీఎస్ఓ, తహసీల్దార్ ఆర్సీపీయూ, డీసీ ఎన్ఎఫ్ఎస్ఏ, డీటీసీఎస్ తేజస్విని, హెడ్ ఆఫీస్ ఐటీ బృందం పాల్గొన్నారు.

# ఏం.సి.సి కి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● పలు అంశాలపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్ నవంబర్04( సమయం న్యూస్,).:** జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం రోజున ఖైరతాబాద్లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్ లతో కలిసి ఓ అండ్ ఎం, రెవెన్యూ, ఎంసీసీ, సింగిల్ విండో, ఏఎంఎస్ తదితర అంశాలపైన సీజీఎంలు, జీఎం, డీజీఎం, మేనేజర్లలతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ.. ఎంసీసీకి వచ్చే ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా కలుషిత నీరు, సీవరేజి ఓవర్ ఫ్లో, మిస్సింగ్ మ్యాన్ హెూళ్లపై వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలన్నారు. ఆఫ్ లైన్ ఫిర్యాదులను సైతం ఎంసీసీ పరిధిలో నమోదు చేసి పరిష్కరించాలని అన్నారు. దానివాళ్ళ మొత్తం ఫిర్యాదులను అధ్యయనం చేసే వీలుకలుతుందని చెప్పారు. అలాగే కొత్త కనెక్షన్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే మంజూరు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త కనెక్షన్ మంజూరులో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఎండీ హెచ్చరించారు. మంచినీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారుల దృష్టి సారించాలని సూచించారు. జలమండలి పరిధిలో త్వరలో వాటర్ ఆడిట్ ను ప్రారంభిస్తామని.. ప్రతి రిజర్వాయర్ నుంచి సరఫరా చేస్తున్న ప్రతి చుక్కనూ లెక్క కట్టేలాగా ఫ్లో మీటర్ ను పెట్టి, చివరి వినియోగదారుని వద్ద కూడా మీటర్ రీడింగ్ సరిపోయేలా లెక్క కడితే ట్రాన్స్ మిషన్ లాస్ తేలుస్తామని అన్నారు. దాని ద్వారా వృథాగా పోతున్న నీటిని గుర్తించి దాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకునే వెసులుబాటు ఉంటుందని ఎండీ వివరించారు. వీటితోపాటు ఎయిర్ టెక్, సిల్ట్ కార్టింగ్ వాహనాల వినియోగంపై సమీక్షించారు. ఈ సమావేశంలో జలమండలి ఆపరేషన్ డైరెక్టర్లు టీవీ శ్రీధర్, వినోద్ భార్గవ సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో ఐజేయూ ప్లీనరీ

● విజయవాడలో నిర్వహించాలని ఏపీయూడబ్ల్యూజే నిర్ణయం

**విజయవాడ నవంబర్04( సమయం న్యూస్).:** ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ (ఐజేయూ) ప్లీనరీ సమావేశాలను ఫిబ్రవరి నెల మొదటివారంలో విజయవాడలో నిర్వహించాలని ఏపీయూడబ్ల్యూజే నిర్ణయించింది. యూనియన్ అధ్యక్షులు ఐ. వి. సుబ్బారావు అధ్యక్షతన మంగళవారం విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ హాలులో యూనియన్ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐ.జే.యూ. జాతీయ అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ ,ఆంధ్రప్రదేశ్, చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలతోపాటు, ఐజేయూ ప్లీనరీ ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా యూనియన్ అగ్రనేత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఐజేయూ ఆవిర్భావం తర్వాత 1992లో రెండో ప్లీనరీ విజయవాడలో ఘనంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఐజేయూ 11వ ప్లీనరీని నిర్వహించే అవకాశం మరోసారి ఏపియుడబ్ల్యుజే కు వచ్చిందని, ప్లీనరీని విజయవాడలోనే నిర్వహించాలని యూనియన్ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. మూడు రోజులపాటు జరిగే సమావేశాల్లో జర్నలిస్టు సమస్యలు, వృత్తి విలువల రక్షణకై తీసుకోవల్సిన చర్యలు, జర్నలిస్టుల భద్రత, మీడియా స్వేచ్ఛపై జరుగుతున్న దాడులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మహాసభలకు దేశం నలుమూలల నుండి దాదాపు 350 మంది ప్రతినిధులు హాజరవుతారని, ప్లీనరీని విజయవంతం చేయడానికి ప్రజాస్వామ్యవాదులంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఐజేయూ ప్లీనరీ నిర్వహణకు మొత్తం తొమ్మిది కమిటీలు ఏర్పాటు చేయాలని కార్యవర్గ విస్తృత సమావేశం నిర్ణయించింది. అలాగే ఐజేయూ ప్లీనరీని పురస్కరించుకుని మంచి వ్యాసాలతో సావనీర్ను విడుదల చేయాలని సమావేశం తీర్మానించింది. ఏపీయూడబ్ల్యూజే డిప్యూటీ జనరల్ సెక్రటరీగా విజయనగరానికి చెందిన పి.ఎస్.ఎస్.వి. ప్రసాదరావును కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. విశాలాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కూన అజయ్ బాబును యూనియన్ క్రమశిక్షణ, అర్హతల కమిటీ కన్వీనర్గా ఎన్నుకున్నారు. ఇవిగాక ప్లీనరీ ఏర్పాట్ల కోసం వివిధ ఉప కమిటీలను త్వరలో ఏర్పాటు చేయాలని, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్సుఅసోసియేషన్, సామ్నా రాష్ట్ర సమావేశాలను నిర్వహించాలని విస్తృత కార్యవర్గ సమావేశం తీర్మానించింది. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధానకార్యదర్శి కంచల జయరాజ్ యూనియన్ ఇటీవల కాలంలో నిర్వహించిన కార్యకలాపాలపై నివేదిక సమర్పించగా, మాజీ ప్రధానకార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయూ జాతీయ కార్యవర్గసభ్యులు నల్లి ధర్మారావు, డా. ఎం .ప్రసాద్ ప్రసంగించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 26 జిల్లా శాఖల అధ్యక్ష కార్యదర్శులు, కన్వీనర్లు సమావేశంలో పాల్గొన్నారు.

# మరో ఆసక్తికర పోరుకు భారత జట్టు సిద్ధం!




**నాలుగో టీ20లో ఆసీస్‌తో అమీతుమీ..**

**గోల్డ్ కోస్ట్ వేదికగా నాలుగో టీ20 మ్యాచ్**

**కుల్దీప్, సంజూకు ఉద్వాసన పలికే అవకాశం**

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-1తో సమంగా నిలిచిన భారత జట్టు మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గురువారం గోల్డ్ కోస్ట్ వేదికగా జరిగే నాలుగో టీ20లో ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. మూడో టీ20లో అద్వితీయమైన ప్రదర్శనతో ఐదు వికెట్ల తేడాతో గెలుపొందిందిన భారత్.. అదే జోరును నాలుగో టీ20లోనూ కొనసాగించాలనుకుంటుంది. మరోవైపు ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలని ఆసీస్ భావిస్తోంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మూడో టీ20లో టీమిండియా మూడు మార్పులు చేయడం జట్టుకు కలిసొచ్చింది. కాంబినేషన్ సెట్ అయ్యిందని మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. దాంతో నాలుగో టీ20లో ఎలాంటి మార్పులు చేయకుండా భారత్ బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్‌కు నిరాశే ఎదురుకానుంది. టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా టీమిండియా ప్రయోగాలు చేస్తోంది.


హర్షిత్ రాణా, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లను తొలి రెండు టీ20ల్లో ఆడించగా.. జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. దాంతో మూడో టీ20లో ఈ ముగ్గురిపై వేటు వేసిన గంభీర్.. జితేశ్ శర్మ, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్‌లకు అవకాశాలు కల్పించింది. ఈ ముగ్గురు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. గాయంతో తొలి మూడు టీ20లకు దూరంగా ఉన్న నితీష్ కుమార్ రెడ్డి అందుబాటులోకి వస్తే తుది జట్టులో చోటు దక్కనుంది. అతని కోసం శివమ్ దూబేను పక్కన పెట్టవచ్చు. ఈ ఒక్కటి మినహా తుది జట్టులో భారీగా మార్పులు జరిగే అవకాశం లేదు. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ సత్తా చాటాల్సి ఉంది. ముఖ్యంగా గిల్, సూర్య వైఫల్యం విమర్శలకు దారి తీస్తోంది. గిల్ స్థానంలో సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా ఆడించాలనే డిమాండ్ కూడా వ్యక్తమవుతుంది. ఈ క్రమంలోనే అతనికి నాలుగో టీ20 కీలకంగా మారింది.

**ఆస్ట్రేలియాతో నాలుగో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ(కీపర్), అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా

# ఐసీసీ మీటింగ్‌కు మొహ్సిన్ నఖ్వీ డుమ్మా

భారతదేశం ఆసియా కప్ 2025 విజేతగా నిలిచి నెల రోజులు దాటినా.. ఇప్పటివరకు టీమిండియాకు కప్ దక్కలేదు. ఈ విషయంలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్, ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ తీరు వివాదాస్పదంగా మారింది. భారత్ తరఫున బీసీసీఐ కప్ ఇవ్వాలని పదేపదే లేఖ రాసినా నఖ్వీ పట్టించుకోవట్లేదు. ఈ సమస్య ఇప్పుడు దుబాయ్‌లో జరుగుతున్న ఐసీసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు మీటింగ్‌లో చర్చకు రానుంది. అయితే, ఈ మీటింగ్‌కు నఖ్వీ గైర్హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. బీసీసీఐ హెచ్చరికకు భయపడే ఆయన సమావేశాన్ని తప్పించుకుంటున్నారా అనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతం దుబాయ్‌లో ఐసీసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశాలు జరుగుతున్నాయి. ఈ కీలక సమావేశాలకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ హాజరు కావడం కష్టమని తెలుస్తోంది. దేశీయ రాజకీయ సమస్యల కారణంగానే నఖ్వీ దుబాయ్‌కు రాలేకపోతున్నారని పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ వర్గాలు చెబుతున్నాయి. అయితే, ఈ సమావేశంలో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ అప్పగించడంలో ఆలస్యంపై అంశాన్ని లేవనెత్తే అవకాశం ఉంది. దీని వలన నఖ్వీపై ఒత్తిడి పెరగవచ్చని భావిస్తున్నారు. నఖ్వీ స్థానంలో బోర్డు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుమైర్ సయ్యద్ ముఖ్య కార్యనిర్వహణ



అధికారుల సమావేశంలో పాల్గొంటారు. నవంబర్ 7న జరగబోయే కీలక బోర్డు మీటింగ్‌లో కూడా సయ్యద్ పాకిస్తాన్ తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. నఖ్వీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనే ఛాన్స్ కూడా ఉంది. సెప్టెంబర్ చివరి వారంలో ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ జరిగింది, కానీ కప్ మాత్రం ఇంకా విజేతలైన టీమిండియాకు అందలేదు. ఆసియా కప్ ఫైనల్ ముగిసిన నెల రోజులు దాటినా, ట్రోఫీ ఇప్పటికీ దుబాయ్‌లోని ఏసీసీ ప్రధాన కార్యాలయంలో లాక్ చేసి ఉంది. ట్రోఫీని వెంటనే ముంబైకి పంపించాలని బీసీసీఐ, ఏసీసీకి లేఖ రాసింది. అయితే, నఖ్వీ మాత్రం బీసీసీఐ ప్రతినిధికి లేదా భారత జట్టు సభ్యుడికి తానే స్వయంగా కప్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. అందుకే కప్ అప్పగించడంలో ఆలస్యం జరుగుతోంది. ఫైనల్ మ్యాచ్ అనంతరం భారత ఆటగాళ్లు నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించడానికి నిరాకరించడం ఈ వివాదానికి మూల కారణం. నఖ్వీ భారత్ వ్యతిరేక ప్రకటనలు చేశారనే కారణంతో టీమిండియా ఆటగాళ్లు ఫైనల్ తర్వాత ఆయన చేతుల మీదుగా కప్ అందుకోవడానికి నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే మొహ్సిన్ నఖ్వీపై చర్యలు తీసుకోవాలని బీసీసీఐ ఐసీసీ సమావేశంలో డిమాండ్ చేసే అవకాశం ఉంది. గతంలో జై షా ఐసీసీ ఛైర్మన్‌గా ఎన్నికైనప్పటి నుంచి నఖ్వీ ఏ ఐసీసీ మీటింగ్‌లోనూ పాల్గొనలేదు. నఖ్వీ పాకిస్తాన్‌లో హోం మంత్రిగా కూడా ఉన్నారు.

# త్వరలో పెళ్లి బంధంలోకి స్మృతి అడుగు



ప్రపంచ ఛాంపియన్ స్మృతి మంధాన త్వరలో వివాహం చేసుకోబోతున్నారు. స్మృతి తన ప్రియుడు పలాష్ ముచ్చల్ తో పెళ్లి చేసుకోనున్నారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ దాదాపు 6 సంవత్సరాలుగా ఒకరితో ఒకరు ఉన్నారు. భారతదేశం ప్రపంచ కప్ గెలిచిన తర్వాత కూడా పలాష్, స్మృతితో కనిపించారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వరల్డ్ కప్ ట్రోఫీతో ఫోటో దిగారు. ఈ జంట భారతదేశం సాధించిన విజయాన్ని కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. పలాష్ తన చేతిపై స్మృతి మంధానా పేరుతో టాటూ కూడా వేయించుకున్నారు. పలాష్ తన సోషల్ మీడియాలో దీని ఫోటోను కూడా షేర్ చేశాడు. పలాష్ ముచ్చల్ సంగీత దర్శకుడు. పలాష్ సోదరి, గాయని పలక్ ముచ్చల్‌తో కూడా స్మృతి మంధానకు మంచి సంబంధం ఉంది. పలక్ ముచ్చల్ స్మృతి పుట్టినరోజున కలిసిన ఫోటో కూడా షేర్ చేసింది. పలాష్ 'తూ హి హై ఆషికీ', 'పార్టీ తో బనతీ హై' వంటి హిట్ పాటలపై వర్క్ చేశారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ లవ్ స్టోరీ 2019లో ప్రారంభమైంది. పలాష్ తన సోదరి పలక్ ముచ్చల్ ముందు స్మృతికి ప్రపోజ్ చేశాడు, ఆమె కోసం చాలా అందమైన పాట కూడా పాడాడు. పలాష్ ముచ్చల్ స్మృతి మంధానతో తన సంబంధం గురించి జూలై 2024లో వెల్లడించాడు, అప్పుడు వారి సంబంధానికి ఐదు సంవత్సరాలు పూర్తయ్యాయి. పలాష్ ఇటీవల మాట్లాడుతూ స్మృతి మంధానా త్వరలో ఇండోర్ కోడలు కాబోతోందని కూడా చెప్పాడు. ఆనంద బజార్ పత్రిక ప్రకారం, ఈ జంట వివాహం నవంబర్ 20, 2025 న జరగవచ్చు. వీరి వివాహం స్మృతి స్వస్థలమైన సాంగ్లీలో జరగవచ్చు.

## పెరిగిన మహిళా క్రికెటర్ల బ్రాండ్ విలువ

ఫైనల్‌లో భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను మట్టికరిపించి తొలిసారిగా విశ్వవిజేతగా నిలిచింది. పురుష క్రికెటర్ల మాదిరిగానే తమ ప్రభావాన్ని చూపి వన్డే ప్రపంచకప్‌ను తమ సొంతం చేసుకుంది భారత మహిళా జట్టు. తమ సత్తా ఏంటో ప్రంపంచానికి చాటి చెప్పింది. ఈ విజయంతో మహిళా క్రికెటర్లపై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుసింది. వరల్డ్‌కప్ విజయంతో టీమ్‌ఇండియా మహిళా క్రికెటర్లకు గౌరవం, గుర్తింపు మాత్రమే కాకుండా, వాణిజ్య విలువ కూడా ఆకాశాన్నంటింది. ఇప్పుడు వీరిని బ్రాండ్ ప్రపంచం కొత్త స్టార్‌లుగా చూస్తోంది. మొత్తంగా చూస్తే ఈ ప్రపంచ కప్ విజయం భారత మహిళా క్రీడాకారిణులకు ఒక కొత్త శకానికి నాంది పలికింది. మహిళా వరల్డ్‌కప్ ఫైనల్ ముగిసిన 24 గంటల వ్యవధిలోనే హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన, షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి ఆటగాళ్ల బ్రాండ్ విలువలు 25 నుంచి 100 శాతం వరకూ పెరిగినట్లు సమాచారం. మొదటి సారిగా ఐసీసీ ప్రపంచ కప్‌ను గెలుచుకున్న తర్వాత మైదానంలో భావోద్వేగపూరితమైన దృశ్యం ఆవిష్కృతమైంది. గెలుపు అనంతరం భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కోచ్ అమోల్ మజుందార్ పాదాలను తాకి నమస్కరించింది. దీంతో భారత గురు- శిష్య సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ చర్య నిలిచింది. మజుందార్ వెంటనే ఆమెను ఆప్యాయంగా పైకిలేపారు. కాగా ఈ విజయం కోచ్, కెప్టెన్ ఇద్దరి కళ్లలో ఆనంద బాష్పాలను నిపింది.

# జైస్వాల్ మెరుపు సెంచరీ

**పలు రికార్డులు నమోదు**

భారత యువ క్రికెట్ సంచలనం యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో సెంచరీ సాధించాడు. ప్రస్తుతం రాజస్థాన్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై తరఫున ఆడుతున్న జైస్వాల్, రెండో ఇన్నింగ్స్‌లో మెరుపు సెంచరీతో జట్టును కష్టాల నుంచి గట్టెక్కించాడు. ఈ సెంచరీతో అతను తన అద్భుతమైన టచ్‌ను ప్రదర్శించడమే కాక, గత 45 ఏళ్లలో టెస్ట్ క్రికెట్‌లో అత్యుత్తమ సగటు కలిగిన ఓపెనర్లలో నెంబర్ 1 స్థానంలో ఎందుకు ఉన్నాడో మరోసారి నిరూపించాడు. రాజస్థాన్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై జట్టు తరఫున ఆడుతున్న యశస్వి జైస్వాల్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు. జైస్వాల్ కేవలం 120 బంతుల్లోనే 11 బౌండరీల సహాయంతో ఈ సెంచరీని పూర్తి చేశాడు. ఈ సెంచరీతో రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్‌లో తీసుకున్న భారీ ఆధిక్యం (300o రన్స్) ఒత్తిడి నుంచి ముంబై జట్టును గట్టెక్కించాడు. ఇది అతని ఫస్ట్ క్లాస్ క్రికెట్ కెరీర్‌లో 17వ సెంచరీ కావడం విశేషం. అంతేకాక, రెడ్ బాల్ క్రికెట్ ఆడిన గత నాలుగు ఇన్నింగ్స్‌లలో అతను రెండు సెంచరీలు, మూడు యాభైకి పైగా స్కోర్‌లు చేశాడు. ఈ సెంచరీతో యశస్వి జైస్వాల్ కేవలం దేశీయ క్రికెట్‌లో మాత్రమే కాక, అంతర్జాతీయ స్థాయిలో కూడా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కనీసం 2,000 టెస్ట్ పరుగులు చేసిన ఓపెనర్లలో, జైస్వాల్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. అతను 1980 నుంచి ఇప్పటివరకు ఉన్న ఓపెనర్లలో అత్యుత్తమ సగటు కలిగిన బ్యాటర్‌గా నిలిచాడు. యశస్వి జైస్వాల్ సగటు 52.60గా ఉంది. ఈ విషయంలో అతను ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హేడెన్‌ను వెనక్కి నెట్టాడు, హేడెన్ సగటు 50.73 గా ఉంది. ఈ గణాంకాలు టెస్ట్ క్రికెట్‌లో అతని అద్భుతమైన స్థిరత్వాన్ని తెలియజేస్తాయి. రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్ భారీ ఆధిక్యం కారణంగా, ముంబై జట్టు రెండో ఇన్నింగ్స్‌లో కష్టాల్లో ఉండే అవకాశం ఉంది. ఈ సమయంలో జైస్వాల్ ఇన్నింగ్స్ జట్టుకు చాలా అవసరం. యశస్వి జైస్వాల్, ముషీర్ ఖాన్ జోడి మొదటి వికెట్‌కు ఏకంగా 149 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, ముంబైకి పటిష్టమైన పునాదిని వేశారు. ముషీర్ ఖాన్ 63 పరుగులు చేసి ఔటైనా, జైస్వాల్ క్రీజులో నిలకడగా ఉండి తన సెంచరీ పూర్తి చేశాడు. అతని ఈ అసాధారణ ఇన్నింగ్స్ ముంబైని సురక్షితమైన స్థితికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది.

# శ్రీచరణి వల్లే భారత్ గెలిచింది

**శ్రీచరణిపై అశ్విన్ ప్రశంసల జల్లు**





భారత మహిళా స్పిన్నర్, తెలుగు తేజం నల్లపురెడ్డి శ్రీచరణిపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. శ్రీ చరణి అద్భుత ప్రదర్శనతోనే టీమిండియా విజేతగా నిలిచిందని కొనియాడాడు. మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో 52 పరుగుల తేడాతో విజయం సాధించి తొలి ప్రపంచకప్‌ను ముద్దాడింది. ఈ టోర్నీలో ఆంధ్ర ప్రదేశ్, కడప జిల్లాకు చెందిన 21 ఏళ్ల శ్రీ చరణి 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది. 9 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ మినహా.. ప్రతీ మ్యాచ్‌లో వికెట్ తీసింది. ఫైనల్‌తో సహా సెమీఫైనల్లో శ్రీ చరణి కట్టడిగా బౌలింగ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రపంచకప్ ఆడిన తొలి క్రికెటర్ గుర్తింపు పొందిన శ్రీచరణి.. పటిష్టమైన ఆస్ట్రేలియాపై లీగ్ మ్యాచ్‌తో పాటు సెమీఫైనల్లో అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఈ రెండు మ్యాచ్‌ల్లో ఆసీస్‌పై ఆమె 5 వికెట్లు పడగొట్టింది. సెమీఫైనల్ ఓటమి తర్వాత ఆసీస్ కెప్టెన్ అలీసా హీలీ.. భారత జట్టులో శ్రీ చరణి ప్రమాదకరమైన బౌలర్ అని పేర్కొంది. అంటేనే ఆమె ప్రభావం ఏలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తాజాగా ఈ విజయంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. శ్రీ చరణిని ప్రత్యేకంగా కొనియాడాడు. భవిష్యత్తులో ఆమె సూపర్ స్టార్ అవుతుందని జోస్యం చెప్పాడు. ఆమె బౌలింగ్ టెక్నిక్ అద్భుతంగా ఉందని కొనియాడాడు. మహిళల క్రికెట్‌లో గొప్ప స్పిన్నర్లు అయిన సోఫీ ఎక్లెస్టోన్, జెస్ జోనాసెలతో శ్రీచరణిని పోల్చాడు. 'శ్రీ చరణి బంతి తిప్పే విధానం, వేగం అద్భుతం. ఆమె బౌలింగ్ టెక్నిక్ సోఫీ ఎక్లెస్టోన్, జెస్ జోనాసెన్, సోఫీ మోలినెక్స్ వంటి టాప్ స్పిన్నర్ల తరహాలోనే ఉంది. ఆమె వెయిట్ ట్రాన్స్‌ఫర్ అమోఘం. బౌలింగ్ చేసే సమయంలో ఆమె శక్తి ఏం వృథా కావడం లేదు. భవిష్యత్తు శ్రీచరణి తప్పకుండా సూపర్ స్టార్ బౌలర్ అవుతుంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. భారత్ సాధించిన అన్ని ప్రపంచకప్‌ల కంటే ఈ విజయం ఎంతో గొప్పదని కొనియాడాడు. ముఖ్యంగా ప్రపంచకప్ టైటిల్‌ను మాజీ క్రికెటర్లు అయిన మిథాలీ రాజ్, జులాన్ గోస్వామికి అందించడాన్ని అశ్విన్ ప్రత్యేకంగా అభినందించాడు. 'భారత మహిళల జట్టు ప్రపంచకప్‌ను తీసుకెళ్లి మిథాలీ రాజ్ చేతిలో పెట్టింది. ఈ విషయంలో నేను హర్మన్ సేనను అభినందిస్తున్నా. భారత పురుషుల జట్టు ఇలా గతంలో ఎప్పుడూ చేయలేదు. కొన్నిసార్లు మీడియా ముందు మాత్రం ఏదో చెబుతుంటాం. ఆ వ్యక్తి అలా చేశాడు.. ఇలా చేశాడని గొప్పగా చెబుతాం. కానీ మాజీ ఆటగాళ్లకు క్రెడిట్ ఇవ్వడాన్ని నేను అయితే చూడలేదు. మా తరం బాగుంది. మీ తరం టీమ్ అంత గొప్పగా లేదనే చర్చలే ఎక్కువగా జరుగుతుంటాయి.

# థ్రిల్లర్ మూవీలో మీనాక్షి చౌదరి

ప్రముఖ నటి మీనాక్షి చౌదరి కొత్త పాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదలైంది. నాగచైతన్య హీరోగా 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండు ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్. సోమవారమే ఈ సినిమాలో ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను విడుదల చేస్తామని నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెలిపారు. అయితే చేవెళ్ళ బసు దుర్ఘటనతో దానిని ఈ రోజుకు వాయిదా వేశారు. ఆ ప్రకారంగా మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ పోస్టర్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇంకా పేరు పెట్టని ఈ మిథికల్ థ్రిల్లర్ మూవీలో దక్ష అనే ఆర్కియాలజీ సైంటిస్ట్ పాత్రను మీనాక్షి చౌదరి చేస్తోంది. తాజా విడుదలైన పోస్టర్ చూస్తుంటే... ఈ పాత్ర సినిమాలో చాలా కీలకమైందనేది అర్థమౌతోంది. దర్శకుడు సుకుమార్ సైతం నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాతో 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రముఖ కన్నడ సంగీత దర్శకుడు అజనీశ్ బి. లోకనాథ్ దీనికి సంగీతం అందిస్తున్నాడు.





# పెద్దిలో మొహిత్ చౌహాన్ పాట

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషన్స్ షురూ అయ్యాయి. సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ క్యారెక్టర్ రివీల్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. అలాగే ఫస్ట్ సింగిల్ టైటిల్ కూడా తెలిపారు. ఈ పాట 'చికిరి' అనే లైన్‌తో ఉంటుందని తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా ఎ.ఆర్.రెహమాన్ వెల్లడించారు. దర్శకుడు, సింగర్ మోహిత్ చౌహాన్‌తో కలిసి కీ బోర్డ్ ముందుకు కూర్చున్న ఫొటోను రామ్‌చరణ్ షేర్ చేసి ఏం వండుతున్నారు గయ్స్' అని ట్వీట్ చేశారు. దానికి 'చికిరి చికిరి.. చరణ్‌గారు' అంటూ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ రిప్లై ఇచ్చారు. దర్శకుడు కూడా అదే సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఎక్స్‌లో వీరి సంభాషణ నెట్టింట వైరల్ మారింది. పాట కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. అయితే ఈ పాట ప్రమోషనల్ వీడియోలో రెహమాన్ కూడా కనిపించబోతున్నారు. చికిరి పాటకి సింగర్ గా మోహిత్ చౌహాన్‌ను ఎంపిక చేశారాయన. హిందీలో ఆయన ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు పాడారు. అక్కడ ఆయన ఎంతో పాపులర్. 'రాక్ స్టార్' సినిమాలో మొత్తం 15 పాట ఉంటే అందులో తొమ్మిది పాటలిన మోహిత్ ఛౌహాన్‌తోనే పాడించారు రెహమాన్. దాంతో ఆయన పేరు పాపురల్ అయింది. మోహిత్ తెలుగు సంగీత దర్శకులతో ఎక్కువ పని చేయలేదు కానీ తమిళ సినిమా పాటల్ని తెలుగులో పాడారు. ఆయన వాయిస్ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. దర్శకుడు నాగ్ అశ్విన్‌కు ఆయనపై ప్రత్యేక అభిమానంతో 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాలో 'ఇదేరా' అంటూ సాగే పాటను పాడించారు. తర్వాత డైరెక్ట్ తెలుగు సినిమా పాడిన సందర్భం లేదు. ఇప్పుడు 'పెద్ది' సినిమాతో తెలుగులో మళ్లీ పాడుతున్నారు. అయితే పెక్యులర్ వాయిస్ చికిరి పాటకు కొత్తదనం తీసుకొస్తుందని టీమ్ బలంగా నమ్ముతోంది.

# రాజాసాబ్ సంక్రాంతికి రావడం పక్కా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ది రాజాసాబ్ సంక్రాతికి పక్కా అని నిర్మాత తేల్చి చెప్పారు.. మారుతీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ధి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందా అని అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇక ప్రభాస్ సినిమా అంటే వాయిదా లేకుండా రిలీజ్ ఉండదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ది రాజాసాబ్ కూడా అదే తరహాలో వరుస వాయిదాలు పడుతూ వస్తుంది. డిసెంబర్ 5 న అనుకున్న సినిమా మరోసారి వాయిదా పడి సంక్రాంతి బరిలో దిగింది. జనవరి 9 న ది రాజాసాబ్ రిలీజ్ కు సిద్ధమవుతుంది. ఇక గతకొన్నిరోజులుగా సంక్రాంతి నుంచి కూడా రాజాసాబ్ తప్పుకుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా రాజాసాబ్ వాయిదా రూమర్స్ ను నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఖండించాడు. కచ్చితంగా రాజుగారు సంక్రాంతికి వస్తున్నారని తెలిపారు. ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టనున్నట్లు.. డిసెంబర్ లో అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయనున్నట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి పుకార్లను నమ్మకుండా ఉండాలని అభిమానులను కోరాడు. ప్రసుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ సినిమాతో ప్రభాస్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.



# దుల్కర్ సల్మాన్..కాంత మూవీ

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది క్లారిటీ రానుంది. ఇప్పటికే కాంత మూవీ నుంచి అమ్మాడివే సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో వచ్చే ఈ మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. భారతీయ సినిమాలో 1960ల నాటి గత యుగానికి నివాళిగా తెరకెక్కుతున్న కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.




# పిఠాపురంలో..అలా మొదలయ్యింది

తొలి చిత్రం 'ప్రేయసి రావే'తోనే దర్శకునిగా తన సత్తా చాటుకున్నారు మహేష్ చంద్ర అయోధ్య రామయ్య, చెప్పాలని వుంది, జోరుగా హుషారుగా, ఒక్కడే, హనుమంతు, ఆలస్యం అమృతం, రెడ్ అలర్ట్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఆయన రూపొందించిన చిత్రం 'పిఠాపురంలో'. 'అలా మొదలైంది' అనేది ఉపశీర్షిక. రాజేంద్రప్రసాద్, పృధ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, జయవాహిని, అన్నపూర్ణమ్మ తదితరులు ముఖ్య తారాగణంగా ఈ చిత్రం రూపొందింది. మహేష్ చంద్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్ఎం మురళి నిర్మిస్తున్నారు. షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. సందర్భంగా దర్శకుడు మహేష్‌చంద్ర మాట్లాడుతూ 'కుటుంబ భావోద్వేగాలు కలగలిసిన ప్రేమకథ ఇది. ఇందులో మూడు జంటల ప్రేమకథలు చూడొచ్చు. ముగ్గురు తండ్రుల పెంపకాల్లోని లోటుపాట్లనీ చూడొచ్చు. ప్రేక్షకులు ఏదో ఒకరకంగా ఈ కథతో కనెక్ట్ అవుతారు. ఈమధ్య కాలంలో 'పిఠాపురం' అనేది ఎంతలా మార-ుమోగిందో అందరికీ తెలిసిందే. ఆ పిఠాపురం నేపథ్యంలోనే సినిమా అంతా సాగుతుంది. పిఠాపురం పరిసర ప్రాంతాల్లో 28 రోజులు, హైదరాబాద్‌లో 15 రోజులు, గోవాలో 6 రోజులు చిత్రీకరణ జరిపాం. ఇందులో మొత్తం మూడు పాటలు ఉంటాయి. గోవాలో ఒక పాటను, హైదరాబాద్‌లో సెట్‌వేసి ఇంకో పాటను, సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్‌లో మరో పాటను చిత్రీకరించాం. దర్శకునిగా నాకు జీవితాన్ని ప్రసాదించిన రామానాయుడు గారి స్ఫూర్తితో కథను నమ్మి, ఎక్కడా వేస్టేజ్ లేకుండా ఈ సినిమా తీశాం. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటిస్తాం' అని తెలిపారు.



# ప్రభాస్ పై కన్నేసిన రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక ఈ ఇయర్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఆడియన్స్ ను అలరిస్తోంది. ఈ ఇయర్ ఇప్పటికే ఆమె నుంచి నాలుగు సినిమాలు రిలీజయ్యాయి. వాటిలో రెండు సినిమాలు హిట్టవగా మరో రెండు సినిమాలు ఫ్లాపయ్యాయి. ఇప్పుడు నవంబర్ 7న ది గర్ల్ ఫ్రెండ్ తో రష్మిక ప్రేక్షకుల ముందుకు రానుంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రమోషన్స్ లో రష్మిక యాక్టివ్ గా పాల్గొంటుంది. సరికొత్త లవ్ స్టోరీతో తెరకెక్కిన ఈ మూవీలో రష్మిక కు జోడీగా దీక్షిత్ శెట్టి నటించగా, ది గర్ల్ ఫ్రెండ్ గురించి అందరూ చాలా గొప్పగా చెప్తున్నారు. ఇప్పటికే సౌత్, నార్త్ లోని పలువురు స్టార్ హీరోలతో నటించారు రష్మిక. తెలుగులో అల్లు అర్జున్, మహేష్ బాబు, విజయ్ దేవరకొండ, నాని లాంటి స్టార్లతో నటించిన రష్మిక, బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్, రణ్‌బీర్ కపూర్, విక్కీ కౌశల్, సిద్ధార్థ్ మల్హోత్రా, ఆయుష్మాన్ ఖురానా లాంటి హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్నారు అలాంటి రష్మిక ఇప్పుడు ఇండియన్ స్టార్ హీరోపై కన్నేశారు. ది గర్ల్ ఫ్రెండ్ ప్రమోషన్స్ లో భాగంగా రష్మిక చాట్‌సెషన్ ను నిర్వహించగా, అందులో రష్మికకు ఓ ప్రశ్న ఎదురైంది. మీరు ప్రభాస్ తో కలిసి నటిస్తారా? అదే జరిగితే మీ కాంబో హైప్ దెబ్బకు నా శవం థియేటర్లో ఉంటుంది, దాన్ని కలెక్ట్ చేసుకోండని ఓ నెటిజన్ ట్వీట్ చేయగా, దానికి రష్మిక రియాక్ట్ అవుతూ సమాధానమిచ్చారు. ప్రభాస్ తో కలిసి యాక్ట్ చేయడం తనక్కూడా ఇష్టమేనని, ప్రభాస్ ఈ మెసేజ్ లు చూస్తారని ఆశిస్తున్నా.. తామిద్దరూ కలిసి ఫ్యూచర్ లో నటిస్తే తన కెరీర్లోనే ఆ సినిమా చాలా స్పెషల్ గా నిలుస్తుందని రష్మిక రిప్లై ఇచ్చారు. రష్మిక చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ చేయనున్న స్పిరిట్ మూవీ కోసం మేకర్స్ రష్మికను సంప్రదించారని వార్తలొచ్చాయి. కానీ తర్వాత ఆ ఛాన్స్ యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రిని వరించింది. మరి రష్మికకు ప్రభాస్ తో కలిసి నటించే ఛాన్స్ ఎప్పుడొస్తుందో చూడాలి.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**